www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:18, బుధవారం, 08.11. 2023

## జనసేన అభ్యర్థుల ప్రకటన

- ప్రకటించిన అధినేత పవన్‌కల్యాణ్
- కూకట్‌పల్లి బరిలో ప్రేమ్‌కుమార్

..మిగతా 2 లో



# ఓటే వజ్రాయుధం

- ఆచి తూచి ఓట్లు వేయాలి
- ఎన్నికల టైమ్ లో ఆగం కావొద్ద
- ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రికేసీఆర్

**విశాలభారతి. హైదరాబాద్:**

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటేసే ముందు బాగా ఆలోచించి వేయాలని భారాస అధినేత, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. భారాస పుట్టిందే తెలంగాణ కోసమన్నారు. మంథనిలో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని కేసీఆర్ మాట్లాడారు. పార్టీ అభ్యర్థి పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

"జనం గెలిచే ప్రజాస్వామ్య ప్రక్రియ రావాలి. పార్టీల చరిత్రలు చూసి ఓటేయాల్సిన అవసరం ఉంది. గిరిజన, ఆదివాసీల విషయంలో కాంగ్రెస్ సరైన విధానాలను అవలంబించలేదు. పీవీ మొదలుపెట్టిన రింగ్‌రోడ్డును పుట్ట మధు పూర్తి చేశారు" అని కేసీఆర్ తెలిపారు. రూ.1000 కోట్ల ప్రత్యేక నిధితో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల మధ్య ఐక్యత లోపిస్తోందని, అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. " బీసీ బిడ్డను గెలిపించాలని మంథని ప్రజలతో పంచాయతీ పెట్టుకుంటా. అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని కేసీఆర్ అన్నారు.

**మేనిఫెస్టోలో లేకపోయినా ఎన్నో చేశాం..**

ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా నీటి తీరువా బకాయిలు రద్దు చేశామని, నీటి తీరువా పన్ను కూడా ఎత్తివేశామని భారాస అధినేత, సీఎం కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గ అభ్యర్థి మనోహర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వ్యవసాయానికి కచ్చితంగా ప్రభుత్వ మద్దతు అవసరమని, అందుకే 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.

విదేశాల్లో సీటొస్తే.. విద్యార్థులకు రూ.20 లక్షలు ఇచ్చామని, జిల్లాకో మెడికల్ కళాశాల తీసుకొచ్చామని కేసీఆర్ చెప్పారు. " కేంద్రం ప్రభుత్వం ఒక్క మెడికల్ కళాశాల కూడా ఇవ్వలేదు. ప్రజల డబ్బును ప్రజలకోసం వాడితే అభివృద్ధి ఇలాగే ఉంటుంది. భారాసకు మతం లేదు..కులం లేదు. అన్ని వర్గాలను కలుపుతూ వెళ్తున్నాం. 75 ఏళ్ల క్రితమే దళితులకు ప్రత్యేక పథకాలు తీసుకొస్తే.. ఇప్పుడు వాళ్ల పరిస్థితులు ఇలా ఉండేవా? అందుకే దళితబంధును తీసుకొచ్చాం" అని కేసీఆర్ అన్నారు.





# కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ 'సీ' టీమ్

- కుటుంబ పార్టీలను తరిమి కొట్టండి
- ఏనాడైనా బీసీల గురించి ఆలోచించారా?
- తెలంగాణలో బీసీ సీఎంను చేయబోతున్నాం
- పేపర్‌లీకేజీలతో యువకుల జీవితాలతో ఆటలా?
- నిరుద్యోగులు జీవితాంతం అలా ఉండాల్సిందేనా?
- బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని మోడీ ఫైర్



**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్‌ప్రభుత్వం అతి పెద్ద మోసం బీసీలకే చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలను కూడా ఎప్పుడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వారు ఎప్పుడూ తమ కుటుంబం కోసమే పని చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేది బీఆర్ఎస్ పార్టీకి సీ టీమ్ అని మోదీ కామెంట్ చేశారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ పైన, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మోదీ నిప్పులు చెరిగారు. వీరు ఏనాడూ బీసీ వ్యక్తిని సీఎం చేయాలని ఆలోచించలేదని అన్నారు.

దళితులు, పీడితులు, ఆదివాసీలకు ఎప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. "అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం సమయంలో మేమే ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశాం. జీఎంసీ బాలయోగిని బీజేపీ తొలి దళిత లోక్ సభ స్పీకర్ ను చేసిందని గుర్తు చేశారు. అలాగే తొలి దళిత రాష్ట్రపతిగా కూడా రామ్ నాథ్ కోవింద్‌ను చేసిందని, అలాగే ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేసి తొలి ఆదివాసీ వ్యక్తిని దేశాధినేత చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీసీ వ్యక్తి సీఎం కాబోతున్నారు. ఇది మోదీ గ్యారంటీ"

**బీఆర్ఎస్ నేతలకు అహంకారం - మోదీ**

"నా కుటుంబ సభ్యులారా.. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు

..మిగతా 2 లో

### బీసీ సీఎంకు జనసేన పూర్తి మద్దతు : పవన్ కల్యాణ్

2004-– 14 వరకు ఎన్నో ఉగ్రవాద దాడులు జరిగాయని.. కానీ మోదీ వచ్చినప్పటి నుంచి వాటిని కంట్రోల్ చేశారని పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మగౌరవ సభలో జనసేన అధినేత హాజరై మాట్లాడారు.30 ఏండ్లల్లో లేని అభివృద్ధి.. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన 10 ఏండ్లలో జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని అరికట్టడమే కాదు.. ప్రతీ భారతీయుడి గుండెలో మోదీ ధైర్యం నింపారని కొనియాడారు. 'మోదీ ఎన్నికలనే దృష్టిలో పెట్టుకుంటే ట్రిపుల్ తలాక్ రద్దు చేసే వారు కాదు.. ఆర్టికల్ 370 రద్దు చేసేవారు కాదు. ఆయన అద్భుతమైన విజనరీ లీడర్. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచింది. ప్రపంచం మొత్తం మనల్ని ప్రశంసిస్తోంది.' అని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రధాని మోదీ ప్రోత్సాహంతోనే చంద్రయాన్ 3 విజయం సాధించిందని చెప్పారు. నీళ్లు నిధుల కోసం తెలంగాణ పోరాటం జరిగింది. కానీ అవన్నీ ఎవరికి అందాయన్నదే ఇప్పుడు ప్రశ్న అని పవన్‌ప్రశ్నించారు. భూమి కోసం భుక్తి కోసం సాయుధ పోరాటం జరిగింది. 4 కోట్ల మంది పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందన్నారు పవన్ కళ్యాణ్. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించడం గర్వించదగ్గ

..మిగతా 2 లో

# కరెంటు బిల్లులు కట్టొద్దు..
# డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వమే..

### బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతాం

- ధరణి స్థానంలో కొత్త వ్యవస్థను తెస్తాం
- బీఆర్ఎస్ ను బొంద పెట్టేందుకు జనం రెడీ
- తమ్మిళ్ల ప్రాజెక్టు కోసం మేమే కొట్లాడాం
- పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

..మిగతా 2 లో






# నేనూ ఏదో ఒకరోజు సీఎం అవుతా..

- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- అట్టహాసంగా నామినేషన్‌కార్యక్రమం
- బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగిన వెంకట్‌రెడ్డి
- నల్గొండను నాశనం చేశారని ఫైర్

**నల్గొండ, విశాల భారతి :**

తెలంగాణ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీల ముఖ్యమంత్రి పదవిపై నేతల కామెంట్లు ఆసక్తికరంగా మారాయి. సోమవారం కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నామినేషన్‌సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేయగా.. మంగళవారం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆయన నామినేషన్ సందర్భంగా ఆసక్తికర కామెంట్లు చేశారు. 'ఏదో ఒక రోజు నేనూ సీఎం అవుతా' అంటూ కొత్త చర్చకు తెరలేపారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో రాజకీయ నేతల ప్రచారం ఊపందుకుంది. అయితే.. నేతలంతా ఆయా పార్టీల మేనిఫెస్టోలతో పాటు వ్యక్తిగతంగా కూడా పలు హామీలు ఇస్తూ.. ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. అందరి సంగతి ఇలా ఉంటే.. కాంగ్రెస్ పార్టీ నేతల పాట్లు ఇంకోలా ఉన్నాయి. పార్టీని అధికారంలోకి తీసుకురావటమెలా అని ఆలోచించటం అటుంచితే.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేనంటే నేను సీఎం అవుతానంటూ పోటీ పడుతున్నారు. ముఖ్యమంత్రి పోస్టు మీద బహిరంగంగానే కామెంట్లు చేస్తూ చర్చనీయాంశంగా మారుతున్నారు. ఈ క్రమంలోనే భువనగిరి ఎంపీ, నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా

..మిగతా 2 లో

## బీజేపీ థర్డ్ లిస్ట్ విడుదల

- 12 మంది అభ్యర్థులతో జాబితా
- మునుగోడు టికెట్ చల్లమల్లకు
- ఈటల అనుచరురాలు తుల ఉమకు వేములవాడ టికెట్

..మిగతా 2 లో

# షర్మిలకు ఊహించని షాక్

- వైఎస్సార్టీపీ నేతల మూకుమ్మడి రాజీనామాలు
- వైఎస్సార్‌పేరు షర్మిల నాశనం చేసిందని ఫైర్
- త్వరలోనే తమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడి
- ఆందోళన చెందవద్దని ప్రకటన విడుదల చేసిన పార్టీ



**విశాల భారతి, హైదరాబాద్:**

అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్టీపీ పోటీ చేయట్లేదని.. కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా మద్దతిస్తున్నట్లు ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల రెండు రోజుల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. రోజుల వ్యవధిలోనే వైఎస్సార్టీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీకి పలువురు కీలక నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు మంగళవారం మూకుమ్మడిగా రాజీమా చేశారు. ఈ మేరకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ నేత గట్టు రామచంద్రరావు నేతృత్వంలో రాజీనామాలు చేసి, ప్రెస్‌మీట్ నిర్వహించారు.

**షర్మిల గో బ్యాక్..**

తెలంగాణ సమాజం నుంచి వైఎస్ షర్మిలను బహిష్కరించాలని.. తమను నట్టేట ముంచిందని రాజీనామా చేసిన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షర్మిల తెలంగాణలో తిరిగితే అడ్డుకుంటామని శపథం చేశారు. 'ఆంధ్ర షర్మిల..గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన షర్మిల వెంటనే తెలంగాణను విడిచిపెట్టాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గట్టు రామచంద్రరావు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి పేరును షర్మిల చెడగొట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్‌లో నిలబడతా అని చివరగా అందరిని రోడ్డు మీద నిలబెట్టింది. ఇన్ని రోజులకు షర్మిలను సపోర్ట్ చేసినందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతున్నాం. మేమంతా షర్మిలను తెలంగాణ నుంచి బహిష్కరిస్తున్నాం. తెలంగాణ ప్రజలంటే షర్మిలకు చిన్నచూపు.. షర్మిల రాజకీయాలకు పనికిరాదు. భవిష్యత్ కార్యచరణ త్వరలోనే చెబుతాం' అని గట్టు చెప్పుకొచ్చారు.

**మోసం.. మోసం!**

మహిళా నేత సత్యవతి మాట్లాడుతూ.. వైఎస్సార్ అభిమానులను షర్మిల

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ 'సీ' టీమ్

**మొదటిపేజీ తరువాయి**

వేయరు. బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుంది. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయం. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలు. బీఆర్ఎస్ నేతలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో కూడా సంబంధాలు ఉన్నాయి. ఆ కేసును సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తుంటే ఆ సంస్థలను ఇక్కడి నేతలు తిడుతున్నారు.

" వేల సంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలంగాణ యువత జీవితాన్ని బీఆర్ఎస్ సర్కారు నాశనం చేస్తోంది. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ యువకుల జీవితాలను నాశనం చేస్తోంది. అన్ని నియామక పరీక్షల్లో అవకతవకలు కామన్ అయిపోయాయి. తెలంగాణ యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ను సాగనంపాలా వద్దా? "' అంటూ మోదీ ప్రశ్నించారు.

## బీసీ సీఎంకు జనసేన పూర్తి మద్దతు : పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి**

**విషయమన్నారు. బీసీ ముఖ్యమంత్రికి జనసేన పూర్తి మద్దతు ఉంటుందని పవన్‌కల్యాణ్‌అన్నారు. దేశంలో మరోసారి మోదీ అధికారంలోకి రావాలంటూ 'ఔర్ ఏక్ బార్ మోదీజీ' అని పవన్ కల్యాణ్ నినదించారు. సకల జనుల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నామని, నీళ్లు, నిధులు , -నియామకాలు అందరికీ అందుతున్నాయా అనేదే ఇక్కడ ప్రశ్న అని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో మోదీ ఆధ్వర్యంలో బీసీ అధికారం సాకారం కావాలన్నారు.**

# బీజేపీ థర్డ్ లిస్ట్ విడుదల

- **12 మంది అభ్యర్థులతో జాబితా**
- **మునుగోడు టికెట్ చల్లమల్లకు**
- **ఈటల అనుచరురాలు తుల ఉమకు వేములవాడ టికెట్**

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** బీజేపీ మూడో జాబితా విడుదలైంది. మొత్తం 12 మంది అభ్యర్థులో లిస్ట్ వచ్చేసింది. ఇటీవల బీజేపీలో చేరిన చల్లమల్ల కృష్ణారెడ్డికి మునుగోడు టికెట్ దక్కింది. ఇక ఈటల అనుచరురాలు తుల ఉమకు వేములవాడ టికెట్ లభించింది. ఈ టికెట్ ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు ఆశించారు. అయినప్పటికీ తుల ఉమకే టికెట్ దక్కడం గమనార్హం.

| నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| చెన్నూరు | దుర్గం అశోక్ |
| ఎల్లారెడ్డి | సుభాష్‌రెడ్డి |
| హుస్నాబాద్ | బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి |
| సిద్దిపేట | దూది శ్రీకాంత్‌రెడ్డి |
| వికారాబాద్ | పెద్దింటి నవీన్‌కుమార్ |
| కొడంగల్ | బంటు రమేశ్‌కుమార్ |
| గద్వాల్ | బోయ శివ |
| మిర్యాలగూడ | సాధినేని శివ |
| మునుగోడు | చల్లమల్ల కృష్ణారెడ్డి |
| నకిరేకల్ | మొగులయ్య |
| ములుగు | అజ్మీరా ప్రహ్లాద్ నాయక్ |
| వేములవాడ | తుల ఉమ |

# నేనూ ఏదో ఒకరోజు సీఎం అవుతా..


**మొదటిపేజీ తరువాయి**


మాట్లాడి కోమటిరెడ్డి.. నల్గొండ నుంచి కోమటిరెడ్డి కూడా సీఎం అయ్యే రోజు వస్తుందని.. ఏదో ఒక రోజు తానూ ముఖ్యమంత్రి అవుతానని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే... ఇప్పుడే సీఎం కావాలనే తొందర మాత్రం తనకు లేదంటూ కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

**నల్గొండను నాశనం చేశారు..**

మరోవైపు.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి విమర్శలు గుప్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి బీఆర్ఎస్ గెలిచిందంటూ ఆరోపించారు. తెలంగాణ ఇస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో నష్టం జరగుతుందని తెలిసినా సోనియా గాంధీ.. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని తెలిపారు. అయితే.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నేరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలను భర్తీలో చేయటంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కోమటి రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు చాలా మందిని ఇబ్బంది పెట్టారని.. నల్గొండను నాశనం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కోమటి రెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే.. నిన్న కొండగల్‌లో నామినేషన్ వేసిన టీపీసీసీ రేవంత్ రెడ్డి కూడా సీఎం పోస్టు మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ బిడ్డ రాష్ట్రానికే నాయకత్వం వహించబోతున్నాడంటూ బహిరంగంగానే వెల్లడించారు. ఈ వ్యాఖ్యలపై సొంత పార్టీ నేతలతో రకరకాల కామెంట్లు చేశారు. అలా ఏలా ప్రకటిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు.. జగ్గారెడ్డి కూడా సీఎంను అవుతానంటూ బహిరంగంగానే ప్రకటించి విమర్శల పాలయ్యారు.

# షర్మిలకు ఊహించని షాక్




**మొదటిపేజీ తరువాయి**

మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే పార్టీలో చేరి.. పాదయాత్రలో పాల్గొన్నానని చివరికి ఇలా జరగడం బాధాకరమన్నారు. 'వైఎస్సార్ కార్యకర్తలు అందరూ అభిమానంతో పార్టీలో చేరారు. నేతలు, కార్యకర్తలందర్నీ షర్మిల మోసం చేసింది. తెలంగాణ నుండి షర్మిలను బహిష్కరిస్తున్నాం. షర్మిల ఎవర్ని గౌరవించలేదు.. సొంత ఎజెండాతో ముందుకు వెళ్ళింది. పాదాల మీద కాదు.. మా అందరి శవాల మీద నడిచేందుకు సిద్ధమైంది. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతున్నాం. రాబోయే ఎన్నికల్లో షర్మిల ఎక్కడ పోటీ చేసినా ఓడిస్తాం' అని సత్యవతి చెప్పారు. మరో నేత గణేష్ నాయక్ మాట్లాడుతూ.. బయ్యారం గుట్టను దోచుకోవడానికి షర్మిల తెలంగాణ రాజకీయాల్లోకి వచ్చారని ఆరోపించారు. తెలంగాణ సొమ్మును దోచుకోవడానికి పార్టీ ఏర్పాటు చేశారని మండిపడ్డారు. షర్మిల తెలంగాణలో ఎక్కడ పోటీ చేసినా రాళ్లతో కొట్టి ఆంధ్రప్రదేశ్‌కు పంపుతామన్నారు. సంజీవ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో షర్మిల ఎన్నో డ్రామాలు నడిపిందన్నారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కై.. నేతలను రోడ్డుపైకి లాగారన్నారు. తెలంగాణ ద్రోహి షర్మిలకు తగిన గుణపాఠం చెబుతామని.. ఆమె రాష్ట్రంలో తిరిగి హక్కేలేదన్నారు.

**ఆందోళన వద్దు..**

కాగా మూకుమ్మడి రాజీనామాలు, కార్యకర్తలు, నేతలు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో వైఎస్సార్టీపీ అధికార ప్రతినిధి నీలం రమేశ్ ఓ ప్రకటన రిలీజ్ చేశారు. ' తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్టీపీ శ్రేణులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదు. మన పార్టీ కేవలం ఎన్నికల్లో మాత్రమే పోటీ చేయలేదు. పార్టీ లేదని.. పార్టీని ఇక నడపరు అని జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి నిజం లేదు. ప్రజా వ్యతిరేక ఓటు చీలకూడదని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలో రాకూడదని మన అధినేత్రి చేసింది త్యాగమే తప్ప.. మోసం కాదు. ఎన్నికల తర్వాత కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపై ప్రజల కోసం పోరాటం ఉంటుంది. ప్రజల పక్షాన వైఎస్సార్ తనయ నిలబడుతుంది. ఈ అంశాలను గౌరవించి ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని ప్రకటనలో రమేష్ పేర్కొన్నారు.

# కరెంటు బిల్లులు కట్టొద్దు.. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వమే..

**విశాలభారతి, హైదరాబాద్:**

గద్వాల గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి అన్నారు. గద్వాల ప్రజాగర్జన సభకు హాజరైన ఆయన బీఆర్ఎస్‌ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "ఈ నడిగడ్డలో ఏ సబ్ స్టేషన్ కైనా వెళదాం. నిజంగా 24 గంటల కరెంటు వస్తుందని నిరూపిస్తే నేను, సంపత్ నామినేషన్ వేయం. లేకపోతే నడిగడ్డలో మీరు ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమా? దొరగారి దొడ్లో జీతగాడిగా బతకడమేనా వెంకట్ రామిరెడ్డి ఆత్మగౌరవం"అంటూ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ మీద కేసీఆర్ బురద జల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

10 ఏండ్లలో బీఆర్ఎస్ చేసిందేమి లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని చెప్పారు. 'కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు..డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది' అని ధీమా వ్యక్తం చేశారు. 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రతి ఆడబిడ్డకు నెలకు రెండు వేల రూపాయలు ఇస్తామని రేవంత్ చెప్పారు.

బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. గద్వాలను బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. వయసు మీద పడ్డా కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ధరణి ద్వారా కేసీఆర్ భూకబ్జాలకు పాల్పడ్డారని.. పోడుభూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేసి మంచి వెబ్ సైట్ తీసుకొచ్చి రైతులకు న్యాయం చేస్తామన్నారు రేవంత్. అంతేగాకుండా కౌలురైతులకు కూడా 15 వేలిస్తామని చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు ప్రతి సంవత్సరం 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు.



యువతులు, మహిళలు, నిరుద్యోగులు అన్ని వర్గాల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపించిందని, బీఆర్ఎస్ ను బొంద పెట్టాలనే కసి ఇక్కడి ప్రజల కళ్లల్లో కనిపిస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆలంపూర్ నియోజకవర్గంలో ఆయన బహిరంగ సభకు హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎమ్మెల్యే సంపత్ హయాంలో జరిగిందేనని అన్నారు. తుమ్మిళ్ల ప్రాజెక్టును కట్టే వరకు కొట్లాడింది సంపత్ అని గుర్తు చేశారు.

"జోగులాంబ ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానన్న కేసీఆర్ ఆ హామీని తుంగలో తొక్కారు. పగవాడు ఉన్నా ఆ గుడి పరిస్థితి ఇలా ఉండేది కాదు. కేసీఆర్ కు చీము నెత్తురు ఉంటే.. 3 గంటల కరెంటు ఇస్తామన్నామని కాంగ్రెస్ ఎక్కడ చెప్పిందో నిరూపించు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ ది. 24 గంటల కరెంట్ అని కేసీఆర్‌చెప్పుకోవడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. "ఇదేనా నడిగడ్డ పౌరుషం... ఒకసారి ఆలోచించాలని కోరుతున్నా. మీ బిడ్డగా చెబుతున్నా అధికారంలోకి రాగానే బోయలకు ఎమ్మెల్సీ ఇస్తాం. నల్లమల్ల బిడ్డగా చెబుతున్నా బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే బాధ్యత మాది. ఇది మన పాలమూరు బిడ్డల జీవన్మరణ సమస్య... ఆత్మగౌరవ సమస్య. కాంగ్రెస్ ను ఓడించేందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ ను చంపేందుకు భుజాన గొడ్డలి వేసుకుని తిరుగుతున్నారు. వారి కుట్రలను తిప్పికొట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలి. ధరణి లేకపోయినా వైఎస్ హయాంలో రైతులకు ఆర్థిక సాయం అందలేదా? ధరణి స్థానంలో మెరుగైన సాంకేతికతతో కొత్త యాప్ తీసుకోస్తాం. రైతుల భూములు కాపాడుతాం. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తాం. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



# కరెంటుపై కట్టు కథలు మానండి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కల్వకుంట్ల కవిత కౌంటర్**

**నిజామాబాద్ , విశాల భారతి:** కరెంటు సరఫరా పై కట్టు కథలు చెప్పడం మానేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. పెద్దపల్లిలో ఎన్టీపీసీ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణకు మోడీ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తోందంటూ కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి "ఎక్స్" లో చేసిన పోస్ట్ కు కల్వకుంట్ల కవిత దీటుగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ విద్యుత్ పీక్ డిమాండ్ 15,500 మెగావాట్లుగా ఉంటే ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు కేవలం 680 మెగావాట్లు మాత్రమే సరఫరా అవుతుందని కవిత తెలిపారు. అంటే తెలంగాణ వినియోగిస్తున్న విద్యుత్తులో పెద్దపల్లి ఎన్టిపిసి ద్వారా వస్తున్నది కేవలం నాలుగు శాతం మాత్రమేనని స్పష్టం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిరంతర విద్యుత్తును అందజేస్తుందంటూ అబద్దాలను వ్యాప్తి చేయవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ కృషి వల్లనే తెలంగాణలో కరెంటు కష్టాలు తీరాయని, విద్యుత్తు లోటు నుంచి మిగులు విద్యుత్ వరకు రాష్ట్రాన్ని అతి తక్కువ సమయంలో తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు.

# జనసేన అభ్యర్థుల ప్రకటన



**ప్రకటించిన అధినేత పవన్‌కల్యాణ్ ■ కూకట్‌పల్లి బరిలో ప్రేమ్‌కుమార్**

**విశాల భారతి, హైదరాబాద్:** త్వరలోనే జరిగే తెలంగాణ అసెంబ్లీ పోటీ చేయబోయే అభ్యర్థులను జనసేనా పార్టీ ఖరారు చేసింది. బీజేపీ పొత్తులో భాగంగా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు మంగళవారం అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్ విషయానికొస్తే.. కూకట్ పల్లి పరిధిలో ప్రేమ్ కుమార్ బరిలోకి దిగనున్నారు.

**జనసేన అభ్యర్థుల జాబితా**

1. కూకట్‌పల్లి ప్రేమ్‌కుమార్
2. తాండూరు శంకర్‌గౌడ్
3. కోదాడ మేకల సతీష్‌రెడ్డి
4. ఖమ్మం మిర్యాల రామకృష్ణ
5. నాగర్‌కర్నూలు వంగ లక్ష్మణ్‌గౌడ్,
6. వైరా సంపత్‌నాయక్
7. కొత్తగూడెం లక్కినేని సురేందర్‌రావు
8. అశ్వారావుపేట ముయబోయిన ఉమాదేవి

# బీజేపీ అభ్యర్థుల నాలుగో జాబితా విడుదల



**విశాల భారతి, హైదరాబాద్:**

తెలంగాణలో నాలుగో విడత బీజేపీ అభ్యర్థుల జాబితా విడుదలైంది. 12మందితో నాలుగో జాబితాను పార్టీ హైకమాండ్‌మంగళవారం విడుదల చేశారు. 52మందితో తొలి జాబితా, 33మందితో రెండో జాబితాను విడుదల చేసిన ఆ పార్టీ మూడో జాబితాలో ఒక్కరి పేరే ప్రకటించింది. తాజాగా నాలుగో విడతలో 12మందితో జాబితా విడుదల చేసింది. 100మంది అభ్యర్థులను ఇప్పటి వరకు బీజేపీ ప్రకటించింది. తెలంగాణలో ఇంకా 19మంది అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. వీటిలో కొన్ని స్థానాల నుంచి జనసేన పోటీ చేయనుంది. జనసేన కోరిన స్థానాలను ఆ పార్టీకి కేటాయించే అవకాశాలు ఉన్నాయి. మంగళవారం ప్రధాని హాజరయ్యే సమావేశానికి పవన్ పాల్గొననున్నారు. ఒకటి రెండు రోజుల్లో జనసేన పోటీ చేసే స్థానాలపై క్లారిటీ రానుంది. తాజాగా జాబితాలో చెన్నూరు ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గానికి అభ్యర్థిని ప్రకటించారు. మాజీ ఎంపీ వివేక్‌కు ఇవ్వాలని భావించినా చివరి నిమిషంలో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో ఆ స్థానాన్ని దుర్గం అశోక్‌కు కేటాయించారు.విద్యాసాగర్ రావు కొడుకుకు ఇస్తారని భావించిన వేములవాడ టిక్కెట్‌ను టిఆర్ఎస్ నుంచి వచ్చిన తుల ఉమకు కేటాయించారు. ఎల్లారెడ్డి స్థానాన్ని వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి కేటాయించారు. హుస్నాబాద్‌లో బొమ్మా శ్రీరామ్ చక్రవర్తికి కేటాయించారు. సిద్దిపేట స్థానాన్ని దూది శ్రీకాంత్ రెడ్డికి ప్రకటించారు. వికారాబాద్‌లో పెద్దింటి నవీన్ కుమార్, కొడంగల్‌లో బంటు రమేష్ కుమార్, గద్వాల్‌లో బోయ శివ, మిర్యాలగూడ సాదినేని శ్రీనివాస్, మునుగోడులో చల్లమల్ల కృష్ణారెడ్డి, నకిరేకల్ ఎస్సీ స్థానానికి నారకంటి మొగులయ్య, ములుగు ఎస్టీ స్థానం నుంచి అజ్మీరా ప్రహ్లాద్ నాయక్‌లకు కేటాయించారు. శేరిలింగంపల్లి, తాండూరు, నాగర్‌కర్నూల్, కోదాడ, కొత్తగూడెం,కూకట్‌పల్లి వంటి స్థానాలను పెండింగ్‌లో పెట్టడంతో వాటిని జనసేనకు ప్రకటిస్తారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. శేరిలింగంపల్లి స్థానాన్ని బీజేపీకి కేటాయించాలని డిమాండ్ ఉంది.







# బిఆర్ఎస్ గ్రాఫ్ తగ్గుతుందా.?

- **సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రచారంలో విఫలం.?**
- **వ్యక్తిగత దూషణలు చేటు చేస్తున్నాయా.?**
- **పత్రికలకి సమాచారం ఇవ్వడంలో ఎమ్మెల్యే విఫలం**
- **ప్రత్యేక కథనం త్వరలో...**

**నకిరేకల్ ,విశాలభారతి:** నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ తగ్గుతోందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గ్రాఫ్ తగ్గడానికి కారణాలేంటి అని ఎందుకు బిఆర్ఎస్ గ్రాఫ్ తగ్గుతుంది.? ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గూర్చి ప్రచారం చేయడంలో బిఆర్ఎస్ నాయకులు విఫలం అయ్యారని అనుకుంటున్నారు. మరీ ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు పత్రికలకి సమాచారం ఇవ్వడంలో ఎమ్మెల్యే విఫలం అయ్యారని కొంత మంది మీడియా ప్రతినిధుల వాదన.? ఎంపీ పై ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలే చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పార్టీ మారడానికి కారణమా.? గ్రాఫ్ తగ్గడానికి గల కారణాలపై పూర్తి వివరాలతో ప్రత్యేక కథనం త్వరలో.



# కాంగ్రెస్ వేవ్ తో బీఆర్ఎస్ కంగారు

- **ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుంటే కష్టమనే భావన.**
- **వలసలు ఇంకా పెరిగే అవకాశం ఉందని అంచనా.**

**సైదాపూర్, విశాలభారతి:** హుస్నాబాద్ లో త్రిముఖ పోరు నెలకొంటే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి లాభపడదామని బి ఆర్ ఎస్ లెక్కేసుకుంది..! ప్రత్యర్థి పార్టీ పైకి లేచేలోగా గెలుపును సొంతం చేసుకోవాలని ఆశపడింది..! ఈ అంచనాకు భిన్నంగా రాజకీయ పరిణామాలు వేగంగా మారుతుండడంతో కంగారెత్తిపోతోంది. ఇదీ హుస్నాబాద్ బీఆర్ఎస్ ప్రస్తుత స్థితి. సమీకరణాలు తలకిందులవుతుండడంతో పరిస్థితి చేయి దాటిపోతోందా? అని ఆ పార్టీలో గుబులు మొదలైనట్లు తెలుస్తోంది. ఇది అసలుకే మోసం తెస్తుందా? అనే సందేహం వారిలో కలుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా బలమైన వర్గం, ప్రజాదరణ ఉన్న బీసీ నాయకుడు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కు మకాం మార్చడంతో కాంగ్రెస్లో ఒక విధమైన గ్రాఫ్ పెరిగింది. ఇటీవల సైదాపూర్ బిజెపి మండల ఉపాధ్యక్షులు కొండ మల్లయ్య గౌడ్ తన అనుచర వర్గంతో కాంగ్రెసులో చేరారు. ఇవన్నీ ఒకదానివెంట ఒకటి జరుగుతుండడం. రాబోయే రోజుల్లో ఎంపీటీసీలు సర్పంచులు ఇంకా వలసలు పెరిగే అవకాశం కనిపిస్తుండడంతో బీఆర్ఎస్ బేజారవుతోంది. ఏది ఏమైనా హుస్నాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ నాయకులు ధీమాతో ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ



**విశాలభారతి,అమనగల్లు:** పేద ప్రజలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి , జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఎంపిపి పద్మారెడ్డి,కల్వకుర్తి అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు గౌడ్ లతో కలిసి మాడ్గుల మండలం అన్నెబోయినపల్లి, సుద్దపల్లి, ఆసిరెడ్డిపల్లి, అంతంపేట, అందుగుల,కుబ్యా తాండ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ప్రచారంలో భాగంగా విస్తృతంగా మండల ముఖ్య నాయకులతో కలిసి పర్యటించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించారు.. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసే బాధ్యత తీసుకుంటుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజల నుండి అనుహ్యమైన స్పందన లభిస్తుందని, నవంబర్ 30తేదీన జరిగే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. సుద్దపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రచారానికి ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పెద్ద ఎత్తున హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబికింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు గౌరవరం ప్రభాకర్ రేడ్డి, పీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి,గౌడ్, సర్పంచులు జంగయ్య, జయలక్ష్మి, లక్ష్మయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కల్వకుర్తి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం**
**: కసిరెడ్డి మాధవి రెడ్డి**

బిఆర్ఎస్ ప్రభుత్వంతో కల్వకుర్తి నియోజకవర్గం ఎక్కడేసిన గొగ్గడి అక్కడే అన్నట్లు అభివృద్ధి శూన్యం మనీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడతారని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే సకలజనులు బాగుపడతారని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు. మంగళవారం అమనగల్లు మున్సిపాలిటీ లోని మూర్తుజాపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచార కార్యక్రమం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టులో పొందుపరిచిన 6 పథకాల గురించీ ఇంటింటికి తిరుగుతూ తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు, అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ 500 రూ"లకు అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహాజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు.రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం కౌలు రైతులకు 15000 రూ"లు,వ్యవసాయ కూలీలకు 12000 రూ"లు .యూవ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల రూ"లు విద్యా భరోసా కార్డు ఇస్తుందన్నారు,అంతే కాకుండా చేయూత కింద 4000 నెలవారీ పింఛన్ 10 లక్షల రూ"ల ఆరోగ్యశ్రీ భీమా అందజేస్తుందన్నారు.ప్రజలకు చేరువయ్యే విదంగా కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టులో పథకాలను చేకూర్చిందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివలింగం, మానయ్య, కృష్ణ నాయక్, విజయ్, హరిలాల్, నాజర్, అలీమ్,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఖతం

## జైపాల్ యాదవ్

**విశాలభారతి,అమనగల్లు:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఉండవని,ఉనికి కోల్పోతున్న కుల వృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు.మంగళవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆలేటి నారాయణ గార్డెన్లో గొర్ల కాపర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,గొర్ల కాపర్ల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేష్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొర్ల కాపర్ల సంక్షేమానికి పెద్దపీట వేశారని,రాష్ట్రంలోని గొల్ల కురుమలందరూ ఆర్థికాభివృద్ధి సాధించేందుకు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేసీఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయుటలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుటకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత రైతు బంధు, రైతు బీమా, రైతు వేదికలు, వైకుంఠ దామల నిర్మాణాలు, నర్సరీలు ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్లు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఉండవని కాంగ్రెస్ పార్టీలో సీఎం ఎవరు అవుతారో వారికె తెలియదన్నారు.కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఎమ్మెల్సీగా రెండు సార్లు అవకాశం ఇచ్చిన సీఎం కెసిఆర్,ఎమ్మెల్యే టికెట్ కోసం కాంగ్రెస్లో చేరారని తల్లి లాంటి పార్టీ మోసం చేశారన్నారు. నియోజకవర్గంలో కసిరెడ్డి ఓటమి తప్పదన్నారు. బిఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో కురుమ,యాదవులు భాగస్వామ్యం కావాలని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల్లోకి వివరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో మూడోసారి సీఎంగా కేసీఆర్, నియోజకవర్గంలో జైపాల్ యాదవ్ నాలుగోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.అనంతరం అమనగల్లు పట్టణ కేంద్రంలో గొర్రె కాపరుల సంఘం సొసైటీ ఏర్పరచుట కొరకు రాష్ట్ర అధ్యక్షుడు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ కు శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణ,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, కడ్తాల్ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, శివ రాజ్ కుమార్, దుద్దు ఆంజనేయులు, ఉప్పల రాములు,తోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతకి ఉచిత గుండె ఆపరేషన్



**విశాలభారతి,ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపల్ పట్టణానికి చెందిన కేతావత్ లలిత, రవి దంపతుల కుమార్తె నిఖిత గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్కెడి బన్సిలాల్, నిఖిత తల్లిదండ్రులతో కలిసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హరీష్ రావు హైదరాబాద్ లోని సిటిజెన్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఎమర్జెన్సీగా అడ్మిట్ చేయిచి ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఫోన్లో సమాచారం అందించినట్లు బన్సిలాల్ తెలిపారు..తమ కూతురి వైద్యానికి సహకరించిన మంత్రి హరీష్‌రావు, బన్సీలాల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఫామ్ అందుకున్న శెట్కార్ కూతురు



**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ యొక్క బి ఫామ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్ ఠాగూర్ చేతులు మీదుగా అందుకుంటున్నా కూతురు నేషనల్ స్పోక్ పర్సనల్ డాక్టర్. గిరిజ షేట్కార్, పీసీసీ సభ్యులు కె శ్రీనివాస్ , అభిషేక్ సార్ ,శివరావు షేట్కార్ .వారితో ఏఐసీసీ ఇంచార్జి రోహిత్ చౌదరి, మనసుర్ అలీ ఖాన్ , ప్రోటోకాల్ ఫైమ్,సూరజ్ తీవరీ పాల్గొన్నారు



# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్.**

**సైదాపూర్, విశాలభారతి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో సోమారం బూడిదిపల్లి గ్రామానికి చెందిన సుమారు 350 బిఆర్ఎస్ సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాశపాక అనిల్ ద్వారా పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, గృహజ్యోతి పథకంతో ప్రతి మహిళ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేనివారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, యువ వికాసం కింద 5 లక్షల విద్య భరోసా కార్డు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ డిసిసి అధికార ప్రతినిధి గుండారపు శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య వీరగోని శంకర్ వీరగొని సదానందం కాశపాక వీరస్వామి కాశపాక అనిల్ కాశపాక శ్రీనివాస్ సదానందం కాశపాక తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన



**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్టు డాక్టర్ సంజీవరెడ్డికి కేటాయించకపోవడంతో ఒక్కసారిగా నిరసనలు భగ్గుమన్నాయి. మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంజీవరెడ్డి ఇంటికి తరలి వచ్చి అక్కడి నుండి రాజీవ్ గాంధీ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ టైర్లను కాల్చి కాంగ్రెస్ పార్టీకి, టిపిసిసి స్టేట్ చీఫ్ రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటికైనా అధిష్టానం వెంటనే టికెట్టు పై పునరాలోచన చేసి, డాక్టర్ సంజీవరెడ్డి పార్టీ టికెట్ కేటాయించాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నకొడుకు గెంటేసినా పట్టించుకుంటలే..

- జగిత్యాలలో ఓ మాతృమూర్తి అసహనం
- నిరసనగా ఎన్నికల్లో నామినేషన్



**విశాల భారతి, హైదరాబాద్:** జగిత్యాల జిల్లా పరిధిలో ఓ 80 ఏళ్ల వృద్ధురాలు తీసుకున్న నిర్ణయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏకంగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకుందా మాతృమూర్తి. అనుకున్నదే తడవుగా మంగళవారం జగిత్యాల నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ కూడా దాఖలు చేసింది. అయితే ఆమె పోటీ చేయడానికి ఓ ముఖ్యమైన కారణం ఉంది. సీటీ శ్యామలను కరీంనగర్‌లో ఉన్న తన ఇంట్లో నుంచి కొడుకు బయటకు గెంటేశాడు. దీంతో ఆమె ప్రస్తుతం జగిత్యాలలో ఉంటున్నారు. తప్పుడు పత్రాలు చూపించి ఇల్లు తనదే అని కొడుకు ఆమెను నడిరోడ్డు మీద పడేశాడు. దీంతో.. ఆమె న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కింది. కానీ, ఆ కేసులో విచారణ ఆలస్యం అవుతూ వస్తోంది. దీంతో.. యావత్ వ్యవస్థ మీదే శ్యామల తీవ్ర అసహనానికి గురైంది. అందుకు నిరసనగా జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసింది.

# రేవంత్‌రెడ్డి రేటు మాట్లాడి టికెట్లు పంచుతుండు



- అందుకే కాంగ్రెస్ నుంచి .. కారులోకి వస్తున్నరు..
- చేరినవారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థుల ఎంపికలో రేవంత్ రెడ్డి రేటు మాట్లాడుకుని అభ్యర్థులకు టికెట్లు పంచారని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. నాడు ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్గా దొరికిన రేవంత్ రెడ్డి, తాజాగా కాంగ్రెస్ ను ఎప్పుడు అమ్ముకుంటారో తెలియని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. పొరపాటున రేవంత్ రెడ్డి సీఎం అయితే గనుక రాష్ట్రాన్ని అమ్ముతాడని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ హయాంలో మహబూబ్ నగర్ ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లారని, సీఎం కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ మెరుగుపడి వ్యవసాయం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. సాగునీరుతో పద్నాలుగున్నర లక్షల ఎకరాలలు పంటలతో సస్యశ్యామలమైందని వివరించారు. కెసిఆర్ ని ఢీకొట్టేందుకు అగ్ర నేతలు క్యూ కట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ను ఢీ కొట్టేందుకు 15 మంది రాష్ట్రానికి క్యూ కట్టారని మంత్రి కేటీఆర్ ఎద్దేవ చేశారు.సాక్షాత్తు దేశ ప్రధాని హైదరాబాద్కు రావలసిన అవసరంవచ్చిందని స్పష్టం చేశారు.ఇవాళ ప్రధాని మోడీ తెలంగాణ వచ్చారు. 15 రాష్ట్రాల బీజేపీ ముఖ్యమంత్రులు, అమిత్ షా, ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్ర నేతలు అంత తెలంగాణ కు క్యూ కట్టారని కేసిఆర్ ను ఢీకొట్టడానికి ఇంత మంది రావాలా?సీఎం కేసిఆర్ సింహం లాంటివాడని ఎన్నికల్లో సింగిల్ గా పోటీ చేసి గెలిచి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్కు
- ఉచితంగా స్థలం ఇవ్వడంపై కోర్టులో వాదనలు
- విచారణను 21కి వాయిదా వేసిన రాష్ట్ర అత్యున్నత ధర్మాసనం




**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రూ.3.70 కోట్ల రూపాయల స్థలాన్ని ప్రభుత్వం జీవో విడుదల చేసి ఆర్బిట్రేషన్‌కు ఉచితంగా ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయవాది కోటి రఘునాథ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. రాయదుర్గ, శేర్లింగంపల్లి మండల పరిధిలో ఆర్బిట్రేషన్‌కు మూడెకరాల స్థలాన్నిప్రభుత్వం కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అయితే ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని ఇవ్వడంపై పిటిషనర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్బిట్రేషన్‌కు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 126పై స్టే ఇవ్వాలని కోర్టును పిటిషన్‌ర్లు కోరారు. పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన కోర్టు... తెలంగాణ ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 21కి హైకోర్టు వాయిదా వేసింది.

# నామినేషన్ వేసిన ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థి సతీమణి



**ఆర్మూర్ ,విశాలభారతి:** మంగళవారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి నామినేషన్సెట్ ను వినయ్ రెడ్డి సతీమణి అనన్య మొదటి సెట్ నామినేషన్ వేశారు,నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అందజేశారు ఈ కార్యక్రమంలో మిర్ధ పల్లి సాయిరెడ్డి, గోర్త రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- రావాలి కాంగ్రెస్ కావాలి ఇందిరమ్మ రాజ్యం
- నందిపేట్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి



**ఆర్మూర్ ,విశాలభారతి:** అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి అవకాశం ఇవ్వాలని మంగళవారం నందిపేట్ పట్టణంలోని విజయభేరిలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు, వినయ్ రెడ్డికి నందిపేట్ ప్రజలు ఘన స్వాగతం పలికారు భారీ గజమాలతో కాంగ్రెస్ శ్రేణులు సత్కరించారు ఆర్మూర్ నియోజకవర్గానికి ఇప్పటివరకు లోకల్ వ్యక్తి ఎమ్మెల్యేగా గెలవలేదని కావున నేను లోకల్ వ్యక్తిని కాబట్టి ఈసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు నందిపేట్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి గ్రామాలలో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతులు పండించే వరి ధాన్యానికి కడ్తల పేరుతో దోచుకుంటున్నారని అన్నారు, తరుగు పేరుతో క్వింటాలుకు మూడు కిలోల కడ్తను తీసి అందిన కాడికి జేబులు నింపుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో వినయ్ రెడ్డి సతిమణి అనన్య మండల అధ్యక్షులు మంద మహిపాల్, గోర్త రాజేందర్,ఇంద్రుడు,తోట రవి, శ్రీనివాస్,యూసుఫ్, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# రాయపర్తిలో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్



**పాలకుర్తి,విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతోంది. మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలోని 150 మందికి పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి' వరంగల్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఇస్తామని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిసెంబర్ 3వ తారీఖున పాలకుర్తిని వీడి పర్వతగిరికి చేరే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొండాపూర్ మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా ఎర్రబెల్లి దయాకర్ రావు కోసం వెట్టి చాకిరి చేశామని, కానీ ఆయన ఏనాడు కార్యకర్తలను పట్టించుకోలేదని అన్నారు. అలాగే ఎన్నిసార్లు చెప్పినా గ్రామాభివృద్ధిపై శ్రద్ధ పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. యశస్వినిరెడ్డి గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు తేరాల సదానందం గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కనుకుంట్ల అశోక్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పున్నం బ్రహ్మం, మాజీ వార్డు మెంబర్లు బొల్లం ఐలయ్య, కనుకుంట్ల వెంకటయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉడతల రాములు, కనకుంట్ల మురళి, రెడ్డబోయిన రాజు, పున్నం సమ్మయ్య, పెద్దగొని యాకయ్య, రాసాల పుల్లయ్య, కొండ వీరయ్య, అవిరెండ్ల ఉప్పలయ్య, అంగిరేకుల కృష్ణమూర్తి, అనపురం ఏకాంబరం, దురిశెట్టి మధుకర్, కక్కేర్ల రాములు, కేతం సోమయ్య, తేరాల రాజేశ్వరి, పెద్ద గోని పద్మ, కొండ సత్తమ్మ, పులుగుజ్జ వినోద, కనుకుట్ల మహేంద్ర కో ల లక్ష్మి కనుకుట్ల మంజుల రెడ్డబోయిన ఉపేంద్ర అల్వాల విజయ కనకట్ల అరుణ మరియు వివిధ కుల సంఘాల నాయకులు, మహిళ సంఘాల నాయకులు, యూత్ నాయకుల తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


# ఎమ్మెల్యే సైదిరెడ్డి చొరవతో ప్రతి ఎకరాకు సాగునీరు



**మఠంపల్లి విశాల భారతి:** హుజుర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చొరవతో ప్రతి ఎకరానికి సాగునీరు మఠంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మఠంపల్లి మండలంలోని అమరవరం లిఫ్టును మండల బిఆర్ఎస్ నాయకులు సందర్శించినారు. లిఫ్ట్ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ బానోతు రమణా నాయక్, సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ పార్వతీ కొండ నాయక్, జడ్పిటిసి జగన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకులు ధరావత్ నవీన్ నాయక్ లు మాట్లాడుతూ మఠంపల్లి మండలంలోని పలు గిరిజన తండాల రైతులు వర్షాబావ పరిస్థితుల దృష్ట్యా పొలాలు ఎండిపోతున్నప్పటికీ ఉత్తమ్ తన పదవి కాలంలో అమరవరం లిఫ్టును గాలికి వదిలేసి, రైతులను పూర్తిగా ఇబ్బందులకు గురి చేయడం, పలుమార్లు రైతులు తమ గోడు ఉత్తమ్ కి విన్నవించుకున్నప్పటికీ ఖాతరు చేయకుండా రైతులని చాలా ఇబ్బందికి గురి చేశాడని, కానీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాత్రం సుమారు 90 లక్షల రూపాయలతో రిపేరు చేయించి నడిపించడం జరుగుతుందని ప్రస్తుత నీటి ఎద్దడి దృష్ట్యా రెండో పంటకు కూడా ఈ లిఫ్ట్ పరిధిలోని పంట భూములకు నీరు అందిస్తామని హామీఇచ్చారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ముమ్మాటికి రైతు వ్యతిరేకి అని, గతంలో కూడా రైతులకు రైతుబంధు అవసరం లేదని మాట్లాడి, రైతు పట్ల తన మొండి వైఖరిని వెల్లడించాడని తెలిపారు. ఇలాంటి ఉత్తంకి వచ్చే ఎన్నికల్లో రైతులు కచ్చితంగా బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బాలాజీ నాయక్, లిఫ్ట్ చైర్మన్ కుందూరు భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఉస్తేలలింగారెడ్డి, అల్లిపురం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ భరత్ నాయక్, ఎంపీటీసీ జ్యోతి అశోక్ నాయక్, మండల అధికార ప్రతినిధి రవీందర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కొండేటి సుధాకర్ రెడ్డి, రాజేష్ నాయక్ లు, లాలి తండా పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, ఉప సర్పంచ్లు జాల కిరణ్,చిన్నపంగు రాజీవ్, పాపారావు, వీరస్వామి, గణేష్,జగన్ మండల నాయకులు నాగేష్, సోషల్ మీడియా టీం బేత శివారెడ్డి, వస్కుల జయరాజు, మాలోతు రవీందర్, అమరవరం గ్రామానికి చెందిన నాయకులు పోశం లింగారెడ్డి, భూమా సైదిరెడ్డి, కోలబోయిన శంబయ్య, కోళ్ల వెంకన్న, కృష్ణ మరియు పలువురు గిరిజన తండాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# అమరుల ఆశయ సాధనకై పోరాడదాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న పిలుపు**

**మహబూబాబాద్ విశాల భారతి:** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలోని కామ్రేడ్ హచ్చన్న, స్థూపంపై సబ్ డివిజన్ కార్యదర్శి గుజ్జు దేవేందర్ జెండా ఎగరవేయడం జరిగింది. లింగన్న స్తూపం పైన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న జెండా ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న మాట్లాడుతూ... విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యాకన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు లచ్చిరాం, గ్రామ కార్యదర్శి రూప్ల, నాయకులు హాప్ల, హార్జ, కేస్లీ, నాయకులు తావు, వేంకన్న, బీక్రీ, కనికి, సక్మీ, లక్ష్మి, గాల్కి, అరుణోదయ కళాకారులు నాయకులు తదితరులు గ్రామ వాసులు పాల్గొన్నారు.



# మంచిర్యాలలో ఏనుగు వైపే మెజార్టీ వర్గాలు

- చాప కింద నీరులాగా ప్రధాన పార్టీల బిసి నాయకుల సపోర్ట్
- పతి కోసం సతీ ఇంటింటి ప్రచారం
- బిసి వాదమే ప్రధాన కారణం

**మంచిర్యాల,విశాలభారతి:** మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ మున్సిపాలిటీలో పదవ వార్డు విలేజ్ నస్పూర్ లో బీఎస్పీ పార్టీ అభ్యర్థి తోట శ్రీనివాస్ ని గెలిపించాలని వారి సతీమణి తోట రజిత ఇంటింటా ప్రచారం చేస్తూ ఏనుగు ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని మంచిర్యాలలో నీలి జెండా ఎగురవేయాలని ప్రజలందరినీ కోరారు. మంచిర్యాల నియోజకవర్గ బి ఎస్ పి అభ్యర్థి తోట శ్రీనివాస్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రచారాన్ని మమ్మురం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తోట శ్రీనివాస్ మాట్లాడుతూ,బిఆర్ఎస్ ,కాంగ్రెస్ బిజెపి ఏ పార్టీలు కూడా బి సి లకు సిటు ఇవ్వలేదాని అన్నారు ఎస్ సి, ఎస్ టి, బి సి మైనార్టీలకు న్యాయం జరగాలంటే అది ఒక్క బి ఎస్ పి పార్టీ తోనే సాధ్యం అన్నారు మెజార్టీ ప్రజాలందరం ఒక్కటై ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. ప్రజలందరికీ బహుజన రాజ్య ఆవశ్యకతను వివరిస్తూ ప్రసారం నిర్వహిస్తున్నారు. ప్రజలందరూ కూడా మనస్ఫూర్తిగా బహుజన రాజ్యాన్ని కోరుకుంటున్నారని ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బి ఎస్ పి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. బహుజన రాజ్యంలో ప్రతి ఒక్క బిడ్డకి అంతర్జాతీయ ప్రమాణాల తో కూడిన విద్య ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రతి పేద ప్రజలకు అందింస్తామని తెలిపారు. ప్రజాలాంత ఆర్ ఎస్ పి , బి ఎస్ పి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నియోజవర్గ ప్రజలు అందరు మీ బిడ్డగా ,బి సి బిడ్డగా ఆశిర్వదించి బారి మెజార్టీతో గెలిపాంచాలని కోరారు.



# బాల్కొండ లో బిజెపి గెలుపే లక్ష్యం

**ఏలేటి అన్నపూర్ణమ్మ**

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా మానాల గ్రామంతో పాటు కమ్మర్ పల్లి మండలం బడి తాండ,దెగావత్ తాండ గ్రామాలలో బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో కమిషన్లకు ఆశపడి మంత్రి ప్రశాంత్ రెడ్డి పనులన్నీ నాసిరకంగా చేశారని మండిపడ్డారు.మానాల గిరిజన సోదరులు పొడు భూముల పట్టాల కోసం 750 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 250 మందికే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మానాల ప్రజల సౌకర్యార్థం కోసం నిర్మించిన 30 పడకల ఆసుపత్రిలో కేవలం 10 పడకలు కూడా లేకుండా కనీసం శాశ్వత వైద్యున్ని కూడా ఇప్పటికీ నియమించకపోవడం మంత్రి ప్రశాంత్ రెడ్డి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కొత్తగా గ్యారంటీల పేరుతో వస్తున్నారని,ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఆ మోసగాళ్లనీ నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల అక్రమ అవినీతి పాలన పోవాలంటే బాల్కొండలో బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట సంజీవ్,గంగాధర్,గంగా నర్సయ్య,రమేష్, సంతోష్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల బరిలో ధర్మ సమాజ్ పార్టీ

**ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన రవ్వ బద్రమ్మ**

**భద్రాచలం విశాల భారతి:** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రవ్వ భద్రమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటున్నానని ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు ఈసారి ఎన్నికల్లో ప్రధాన పార్టీలు అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ , కాంగ్రెస్, సిపిఎం, బిజెపి వంటి ప్రధాన పార్టీలు ఏ ఒక్క పార్టీ కూడా మహిళ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలపలేదనిఅంటే ఈ పార్టీలకు మహిళల పట్ల ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని ఆమె ఆవేదన చెందారు మహిళల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని తప్ప నిజమైన ప్రేమ లేదని ఆమె తెలిపారు మహిళలను గౌరవించలేని పార్టీలు చట్టసభల్లో మహిళల హక్కులను ఎలా కాపాడతారని ప్రశ్నించారు ఇప్పటికైనా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు మహిళలకు ఇచ్చే గౌరవాన్ని గమనించాలని ఆమె అన్నారు ధర్మ సమాజ్ పార్టీ ఒక్కటే మహిళలను గౌరవించి ఈసారి ఎన్నికల్ల బరిలోకి నన్ను బలపరిచారని ఆమె అన్నారు. చట్టసభల్లో మహిళల హక్కులను గురించి మహిళా సమస్యల పైన కొట్లాడుతానని ఈసారి ఎన్నికల్లో నాకే ఓటేసి గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రామదాసు నరేష్ ప్రకాష్ క్రాంతి రవి చంటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ బిజెపి లోకి భారీగా యువత చేరి

**నారాయణఖేడ్,విశాలభారతి:** బీజేపీ అభ్యర్థి జెనవాడే నేతృత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రతి రోజు భారీగా యువకులు బిజెపిలో చేరుతున్నారు. మంగళవారం నాడు ఉజలంపాడు, సత్యగామా, లింగ నాయక్ పల్లి, గ్రామాల నుంచి వందల సంఖ్యలో యువకులు బిజెపిలో చేరారు. కండువా కప్పి సంగప్ప వారిని పార్టీలోకి ఆహ్వానించారు. నారాయణఖేడ్ రూరల్ మండలంలో నిర్వహించిన ప్రచారంలో ప్రజల నుంచి అనూయ స్పందన వస్తుందని అన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధి చేయాలన్న లక్ష్యం కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని ఖచ్చితంగా ఎన్నికల్లో అవినీతి పార్టీలైన టిఆర్ఎస్ కాంగ్రెస్కు ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ లోకి పలువురి చేరికలు

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు,సీఎం కేసిఆర్ జనరంజక పాలనకు ఆకర్షితులై బాల్కొండ, మోర్తాడ్,భీమ్గల్,ఏర్గట్ల మండలాలకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున సుమారు100 మంది రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- యస్.పి కె.అపూర్వ రావు
- బైండోవర్ నిబంధనల అతిక్రమించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా

**నల్లగొండ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణం లో ప్రజలు ఓటు హక్కు వినియోగంచుకోడానికి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నారని ఎస్పీ అపూర్వ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పాత నేరస్థులు, రౌడీ షీటర్లు,గత ఎన్నికల్లో శాంతి భద్రతల విఘాతం కల్గించి పలు కేసులలో ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేశారని మిర్యాలగూడ ఒకటవ పట్టణ పరిధిలో గల గాంధీ నగర్ కి చెందిన రౌడీ షీటర్ ఇంజమూరి కొండల్ అనే వ్యక్తిని ఎన్నికల నిబంధనల ప్రకారం బైండోవర్ చేసిన మరుసటి రోజే నిబంధనలను అతిక్రమించి అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తి పై దాడి చేయగా బాధితుడి పిర్యాదు మేరకు నిందితుడు కొండల్ పైన మిర్యాలగూడ ఒకటవ పట్టణ సీఐ రాఘవేందర్ కేసు నమోదు చేసి మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు ముందు హాజరు పర్చగా నిందితునికి 1లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.ఎవరైన రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే డైయల్ 100 గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని తెలిపారు.



# ఖేడ్ లో గెలిచేది కాంగ్రెస్ రాకేష్ శెట్కర్

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండలం లో రాష్ట్ర యాత్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా ముమ్మరంగా పెద్ద సంఖ్యలో ప్రజలతో ప్రచారం మొదలుపెట్టారు ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మొదలు పెట్టి శంకరంపేట మండలంలో ఎస్సీ మరియు బిసి మహిళలు యువకులు సభ్యులు సుమారు గా భారీ ఎత్తున 100 మంది పైన బి ఆర్ స్ పార్టీ ని విడిచి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారందరూ దళిత బంధు లేదు మరియు రైతు రుణమాఫీ లేదు ఏమీ అభివృద్ధి చేయని బిఆర్ఎస్ భూపాల్ రెడ్డి ని ఓడించి సురేష్ కుమార్ శెట్కార్ గెలిపించి అసెంబ్లీకి పంపించి ఇందిరమ్మ రాజ్యం రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలు నచ్చాయి అని మహిళా లు మొదటి రోజే భారీ ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారిని ఉద్దేశిస్తూ రాకేష్ శెట్కార్ 6 గ్యారంటీలను ఇప్పటికే కర్ణాటకలో చెప్పినవన్నీ చేసి చూపెట్టిందని మన తెలంగాణలో కూడా ప్రభుత్వం వచ్చిన వెంబడే 6 గ్యారంటీలు తప్పక నెరవేరుస్తుందని చెప్పారు ఇంతమంది చేరడం కాంగ్రెస్ పార్టీ 50 వేల పై మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**వాజేడు విశాలభారతి:** మండల కేంద్రంలో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రుడు గ్రామంలో గట్టి నితిన్ 19 సంవత్సరాలు అనే వ్యక్తి తన తల్లిదండ్రులైన గట్టి స్వామి లలితలను పది రోజుల క్రితం తనకు ఇష్టమైనటువంటి బైకును రెండు లక్షల 50 వేల రూపాయల ఖరీదు కొనుగోలు చేయమని తల్లిదండ్రులతో గొడవపడ్డాడు తల్లి అయిన లలిత డబ్బులు లేవు తర్వాత కొనుక్కునేవని చెప్పి చేను పనికి తల్లిదండ్రులు వెళ్ళినారు. ఇంటిదగ్గర ఎవరు లేని సమయంలో నాకు ఇష్టమైన బైకు కొని ఇవ్వలేదని పురుగు మందు తాగిండు వెంటనే హనుమకొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించినప్పటికీ సోమవారం రాత్రి 10 గంటలకు మృతి చెందినాడు. తల్లిదండ్రులకు ఒకడే కొడుకు కావడంతో కన్నీరు మున్నీరయ్యారు.



# బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల కార్మికులపై అవగాహన

**చిగురుమామిడి,విశాలభారతి:** చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్ వారి నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బి. సి.ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు బాలకర్మిక వ్యవస్థ గురుంచి తెలియజేశారు. ఇందులో ఐ ల్ ఓ138 ప్రకారం 14 సంవత్సరాలలోపు పిల్లలు ఎలాంటి పనులు చేయరాదు.14 సంవత్సరాల నుండి 18సంవత్సరాలలోపు వారు ప్రమాదకర పనులైన స్ప్రే చేయడం, అధిక బరువులు మోయడం ,యంత్రాలతో, పశువులతో పనిచేయడం , ఎక్కువ సేపు వంగి పని చేయడం, పదునైనా పనిముట్లతో పని చేయకూడదని, రైతులు,కూలీలు కీటక నాశిని పెస్టిసైడ్ పిచికారి చేసే సమయంలో తప్పనిసరిగా తలకి హెల్మెట్, ముక్కుకి మాస్కు, కళ్ళకు అద్దాలు, చేతులకు గ్లౌస్లు, శరీరాన్ని మొత్తం కప్పి ఉంచే విధంగా నిండుగా ఉండే దుస్తులు ధరించి మందు పిచికారి చేయాలని, పిచికారి సమయంలో చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆ ప్రదేశానికి వెళ్లొద్దని, పిచికారి చేసేవారు 18 సంవత్సరాలు వయస్సు పై బడిన వారే పిచికారి చేయాలని, శిక్షణ ,నైపుణ్యం, ఆరోగ్యంగా ఉన్నవారే స్ప్రే చేయాలని, స్ప్రే చేసిన తరువాత ఖాళీ పురుగుమందు డబ్బాలను సరైన పద్ధతిలో నాశనం చేయాలని, ఈ కార్యక్రమంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ సమన్వయకర్తలు రమేష్, జితేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలాడి లక్ష్మణరావు ఉపాధ్యాయులు కానిగంటి రాజమౌళి, ప్రతిమ, శంకరమ్మ, శంకర్, జ్యోత్స్న, శ్యామయ్య, విద్యార్థులు పాల్గొన్నారు



# కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**విశాలభారతి,అమనగల్లు:** బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ భారీ మెజారిటీ విజయం సాధించడం ఖాయం అని ఆమనగల్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అర్జున్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల ఉపాధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో మాలేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువతి యువకులు, రైతులు బిఆర్ఎస్ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత జైపాల్ యాదవ్ ను 4వ సారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామన్నారు.వచ్చే 5ఏండ్లలో మంత్రి హోదాలో జైపాల్ యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గన్ని రోల్ మాడల్ గా తయారు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘము అధ్యక్షులు కుమార్, ఎంపీటీసీ సరిత పంతు నాయక్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సత్యం, ఉపసర్పంచ్ అలివేలు కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు జంతుక కృష్ణ, నాయకులు బొడ్డుపల్లి లక్ష్మయ్య రామస్వామి రాఘవేందర్ లక్ష్మయ్య, వెంకటేష్, మల్లేష్, శివ శ్రీనివాస్ వెంకటయ్య విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాదళ్ మండల బ్లాక్ చీఫ్ ఆర్గనైజషన్ అధ్యక్షులుగా వెర్రా నర్సింహా నియామకం

**భువనగిరి విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల బ్లాక్ చీఫ్ ఆర్గనైజషన్ అధ్యక్షులు గా వెర్రా నర్సింహా జిల్లా సేవ దళ్ జిల్లా చీఫ్ ఆర్గనైజషన్ సామల రవీంద్ర నియమించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలో పితానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వాజీద్ గారు మాట్లాడు తు నా పదవి కీ సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ గారికి పొత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగెళ్ల పల్లి రవి కుమార్ బర్రె జహంగీర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

**ఝాన్సీ యశస్వినిరెడ్డి**



**పాలకుర్తి విశాల భారతి:** పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని తొర్రూరు మండలం కొమ్మనపల్లి తండా, చింతలపల్లి, జీకే తండాల్లో గడపగడపకు కాంగ్రెస్, పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలు, బోనాలతో మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఝాన్సీ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఇక్కడి ప్రజలు మూడు సార్లు అవకాశమిచ్చారని, కానీ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. మోసం చేయడంలో ఎర్రబెల్లి దయాకర్ రావును మించినవ్యక్తి లేరని ఆరోపించారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజన బంధు అంటూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. గత రెండు ఎన్నికల్లో డబుల్ బెడ్రూం ఇండ్ల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. పేదలకు ఇండ్లు కావాలన్నా, ఇండ్లు కట్టించాలన్నా, రైతులకు మేలు చేయాలన్నా అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఉద్యోగాల పేరు చెప్పి యువతీ యువకులను కేసీఆర్ ప్రభుత్వం వంచించిందన్న యశస్వినిరెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో చేసి చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ కు రెండు సార్లు అవకాశమిచ్చారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని, ప్రజలకు సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. తనను గెలిపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు తన జీతాన్ని కూడా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడానికి ఉపయోగిస్తానని అన్నారు. గత మూడు దఫాలుగా దగాకోరు మాటలతో ప్రజలను మోసం చేస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుస్తున్నారని, ఈసారి ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా 24 రోజులు కష్టపడి తనను గెలిపిస్తే వచ్చే ఐదేళ్లు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కోసం పని చేస్తానని



## ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి విశాల భారతి:** పట్టణంలోని ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరికీ ఏలాంటి సమస్యలు పరిష్కరిస్తామని మరియు ఆర్యవైశ్య కార్పొరేషనూ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడతావని కార్పొరేషన్కు కృషి చేస్తానని పేద ఆర్యవైశ్యుల అందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఖాళీ స్థలం ఇప్పిస్తానని తెలియజేయడం జరిగింది. ఆర్యవైశ్యులందరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరులో బీజేపీ కోర్ కమిటీ సమావేశం

**భువనగిరి విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ గారు అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వీ శ్యాం సుందర్ రావు గారు,ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ... ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం పై అసహనంతో, వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆలేరు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు, బిసి బంధు వంటి అనేక పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మాత్రమే ఇచ్చారని , నిజమైన పేద ప్రజలకు ఇవి అందడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారికి అందుబాటులో లేకుండా పోయారన్నారు. అవునా అందరు సైనికుడిలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్,కర్ణాటక ఎమ్మెల్యే చంద్రులమన్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్,బొట్ట అబ్బయ్య నాయకులు పాల్గన్నారు.

## గాదరి కిషోర్ కుమార్ ని గెలిపించుకుందాం

**వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్**



**నూతనకల్ విశాల భారతి:** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కె దక్కిందని అన్నారు. రైతుబంధు ,రైతు బీమా, దళిత బందు, బీసీ బందు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణ మారుస్తున్నారని అన్నారు. గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దని అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని గుర్తు చేశారు . శాసన సభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశారని గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతోపాటు మురికి కాలువల వంటి మౌలిక సదుపాయాల కల్పించారని వారన్నారు నియోజకవర్గంలో సాగునీటి కొరతతో ఎడారిగా మారినా ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్ కే దక్కిందని ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ ని గెలిపించాలని మండల ప్రజలను కోరారు.



## ఆరోగ్యమే మహాభాగ్యం

**డాక్టర్ రాజ్ కుమార్, హెచ్ఎం రాయిపెల్లి యాకయ్య**

**తొర్రూర్ విశాల భారతి:** ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని డాక్టర్ రాజ్ కుమార్ కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు. కొమ్మనపల్లి తండా లో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపులో ఆవాస ప్రాంతంలోని ప్రజలందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తుతో ఉండాలని తెలిపారు .ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారము నిలువ నీరు మురికి నీరు లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాడ్యా రమేష్ పంచాయతీ సెక్రటరీ లెనిన్ ఏఎన్ఎం శారద ఆశా వర్కర్ నీల అంగన్వాడి టీచర్ సునిత ఆయా గుమ్మీ ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపికి శేపూరి రవీందర్ రాజీనామా

**త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా**

**చిట్యాల విశాలభారతి:** బిజెపి రాష్ట్ర అధిష్టానం అనాలోచిత నిర్ణయాలతో నిర్వీర్యం చేస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీంద్ర అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు పదవులకి,పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతమైతున్న సమయంలో అనాలోచిత నిర్ణయాలతో బిజెపి పార్టీ అధ్యక్షునిగా కిషన్ రెడ్డిని నియమించడంతో గ్రాఫ్ తగ్గిందని అన్నారు. కార్యకర్తల అదృష్టం మేరకు చర్చించి భవిష్యత్ కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని బలోపేతం చేశామని కానీ నిన్నటి వరకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ఆశ చూపి మోసం చేసిందని అందుకే పార్టీ మారుతున్నామని అన్నారు. రెండు రోజుల్లో నాయకులు కార్యకర్తలతో చించి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన వారిలో నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెరుకు లింగస్వామి గౌడ్, శేరుబావి గూడెం వార్డ్ మెంబర్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి చేపూరి రాజు, జిల్లా నాయకులు ఇమ్మడి విజయ్ కుమార్, పాకాల దినేష్, ఆగు సైదులు, చేగురి మహేష్, జిట్ట నాగరాజు, పిట్ల దుర్గయ్య, సుంచు రవి, జిట్ట దశరథ, శివరాత్రి కొండల్, శివరాత్రి అలివేలు, చేగురి జానీ, గంజి కృష్ణ, గంజి రాజేష్, చేపూరి శ్రీనివాస్, గంజి తులసీ దాస్, వెంకటేష్, సింగిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు



## గుర్తూర్ మోడల్ స్కూల్ హస్టల్ ప్రారంభించాలి

- **నిర్లక్ష్యానికి మరో పేరుగా మారిన విద్యా శాఖ**
- **ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**

**తొర్రూర్ విశాల భారతి:** మండలంలోని గుర్తూర్ మోడల్ స్కూల్ హస్టల్ ని వెంటనే ప్రారంభించాలని ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ మండల కమిటీ ఆద్వర్యంలో ఎమ్మార్వో కార్యలయంలో డిప్యూటీ తహసీల్దారు నర్యయ్య వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ దాదాపు విద్యా సంవత్సరం ప్రారంభమై 8 నెలలు గడుస్తున్న విద్యా శాఖ అధికారులు మెద్దు నిద్ర పోతున్నారని అన్నారు. దానితో పాటు ఆ హస్టల్ లో సరైన సౌకర్యాలు కూడా లేవు అని అన్నారు. జిల్లాలో చాలా మోడల్ స్కూల్ హస్టల్ల పరిస్థితి ఇలాగే ఉంది అన్నారు. విద్యార్థులు రోజు వెళ్లిరావాడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో విద్యా శాఖ అధికారులు మోడల్ స్కూల్ హస్టల్ల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారు అని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. దానితో పాటు హస్టల్ విద్యార్థులకు మోస్ చార్జీలు పెంచకపోవడం వలన వారికి నాణ్యమైన భోజనం అందడం లేదు అన్నారు.కావున దీని పై విద్యా శాఖ అధికారులు స్పదించి,గుర్తూర్ మోడల్ స్కూల్ హస్టల్ తక్షణమే ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్,ఎఫ్,ఐ తొర్రూర్ మండల నాయకులు ప్రసాద్, చరణ్,నవీన్,మహేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## పీడీయస్యూ విద్యార్థి అమరవీరుల వారోత్సవాలు

- **అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం**
- **అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం**
- **సమసమాజ స్థాపనకై పోరాడుదాం**
- **పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

**మహబూబాబాద్ విశాల భారతి:** జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో పిడిఎస్యు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ... జార్జి రెడ్డి ఉద్యమ పటిమను పుణికిపుచ్చుకునీ ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారు,విద్యార్థి లోకాన్ని చైతన్య పరిచే క్రమంలో హక్కుల సాధనకై జరిగిన పోరాటంలో ఎందరో విద్యార్థి నాయకులు అశువులు బాసినారు అన్నారు. అదేవిధంగా నాయకులు గొడిశాల మనోజ్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యలపైన పోరాడేదే పిడిఎస్యు అని ఆ క్రమంలోనే కొన్ని ఫాసిస్టు శక్తులు, పోలీసు మూకలు విద్యార్థి నాయకులను అతి కిరాతకంగా చంపడం జరిగింది అన్నారు. అట్టి సందర్భంగానే ప్రతి ఏటా నవంబర్ 5 నుండి 11 వరకు పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్, రాంబాబు, సౌజన్య, అఖిల, స్వప్న, స్వర్ణ, నవీన్, మధు, శివాజీ, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలి

**చిట్యాల విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య అధ్యక్షతననిర్వహించిన మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకి వివరించాలని కౌన్సిలర్ లు బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన మభ్య పెట్టిన ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గా కెసిఆర్, నకిరేకల్ లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు,గుండె బోయిన సైదులు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, నాయకులు గోధుమ గడ్డ జలందర్ రెడ్డి,బెల్లి సత్తయ్య ,జిట్టా బొందెయ్యా, సిలివేరు శేఖర్, పందిరి రమేష్ ,జమండ్ల శ్రీనివాస్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ దిశగా గాదరి కిషోర్ కుమార్

**జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి**



**నూతనకల్ విశాల భారతి:** నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కె దక్కిందని అన్నారు. నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశారని ,గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతోపాటు, కాలువల వంటి మౌలిక సదుపాయాల కల్పించారని వారన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కొరతతో ఎడారిగా మారినా ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్ కే దక్కిందని ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ ని గెలిపించాలని మండల ప్రజలను కోరారు. గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించి కెసిఆర్ ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని గుర్తు చేశారు. తుంగతుర్తి అసెంబ్లీ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ప్రచార కార్యక్రమాన్నికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు..



## కాంగ్రెస్ పార్టీలో చేరిన పందిరి శ్రీనివాస్

**ఎంపీ వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక**

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్వర్యంలో భువనగిరి ఎంపీ, నల్గొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నార్కెట్పల్లి మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**మంచిర్యాలలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్.**

**మంచిర్యాల, విశాలభారతి:** మంచిర్యాల నియోజకవర్గంలో ముల్కల్ల, వేంపల్లి, గూడెం, పాతమామిడిపల్లి, మంచిర్యాల నుండి పెద్ద ఎత్తున నాయకులు , కార్యకర్తలు, మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అందుకే బీఆర్ఎస్ మొత్తం కాంగ్రెస్ వైపే చూస్తుందని రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ దే నని ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# మ్యానిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే

- ప్రపంచస్థాయి పట్టణాల సరసన సూర్యాపేట ను చేర్చడమే నా స్వప్నం
- భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా
- ప్రజల ఆశలు ..ఆశయాల మేరకు పని చేశా
- పేట అభివృద్ధి కోసం ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపా
- నాకంటూ శత్రువులు ఎవరూ లేరు



**సూర్యాపేట విశాలభారతి :** జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి అనీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట లో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. పదేళ్ల క్రితం వలసలతో అగమైన తెలంగాణలో వలసలు నిరోధించి, 30 లక్షల మంది ఇతర రాష్ట్ర కూలీలకు ఉపాధి ఇచ్చే స్థాయికి చేర్చిన ఘనత కెసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. దేశంలో నేటికీ 30 నుండి 40% ప్రజలు ఒక పూట తిండికే పరిమితమై మిగతా పూటలు పస్తులు ఉంటుంటే, మూడు పూటలా ప్రజలకు తిండి పెడుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు .కోటి ఎకరాల భూమి సాగిలోకి తెచ్చి, కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందన్నారు. జరిగిన పదేళ్ల కాలం లో సూర్యాపేట లో జరిగిన అభివృద్ధి ప్రజలు గుర్తించాలని కోరిన మంత్రి,గతంలో ఎలాంటి అభివృద్ధి కి నో స్మశాన వాటిక నేడు షూటింగ్ లకు కేరాఫ్ గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల ఆశలు ఆశయాల మేరకు పని చేశా అన్నారు. ప్రపంచస్థాయి పట్టణాల సరసన సూర్యాపేట ను చేర్చడమే నా స్వప్నం అని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం పనిచేస్తానన్న మంత్రి,రానున్న ఎన్నికల గురించి మేం ఆలోచించడం లేదు..భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్నా అన్నారు. సూర్యాపేట కు పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి పది వేల మంది యువత కు ఉపాధి కల్పిస్తామని తెలిపారు.కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే అన్న మంత్రి, వారి పాలనలో పైరవీకారులదే రాజ్యం అన్నారు. కాంగ్రెస్ కు అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందని అన్నారు. సూర్యాపేట లో నాకంటూ శత్రువులు ఎవరూ లేరన్న మంత్రీ, ప్రజల భూములు, ఆస్తులు గుంజుకుని వారికి శత్రువులైన వారంతా నా శత్రువులే అన్నారు.వారి అక్రమాలకు అడ్డుపడినందుకే ఉమ్మడి జిల్లా లో శతృవులు అంతా ఏకమయ్యారని పేర్కొన్నారు.నాకు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువులను తరిమికొట్టే బాధ్యత ప్రజలదే అన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత యువతదే అన్నారు.కేసిఆర్ నాయకత్వమే తెలంగాణా కు శ్రీరామరక్ష అన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ కటిక చీకట్లు ఏర్పడడం ఖాయమని అన్నారు.

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే సౌభాగ్యలక్ష్మి పథకం అమలు చేస్తామని, అర్హులైన వారికి రూ.400లకే సిలిండర్, తెల్ల రేషన్ కార్డున్న వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. కేసీఆర్ తెచ్చిన పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారాయని, పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఆర్టీసీ విలీన ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి, పెన్షన్ వర్తింపజేసే విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట లో జరుగుతున్న అభివృద్ధిని ఇంకా ఇంకా ముందుకు తీసుకెళ్ల వలసిన అవసరం ఎంతైనా ఉందన్న మంత్రి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## 13న దీపావళి నోములు వ్రతాలు జరుపుకోవాలి

**శాలిగౌరారం విశాలభారతి:** ఈ సంవత్సరం దీపావళి కొత్త నోములు లేవని శాలిగౌరారం మండల పురోహితులు తెలిపారు. శాలిగౌరారంలో వారు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ నవంబర్ 11 వ తేదీ శనివారం రాత్రి తెల్లవారితే ఆదివారం ఉదయం 4 గంటలకు నుండి మంగళహారతులు, నరక చతుర్దశి,12 వ తేదీ ఆదివారం ఉదయం దైవ దర్శనం, పండుగ వేడుకలు, ధనలక్ష్మి పూజలు, రాత్రి వరకు నిర్వహించుకోవాలన్నారు.13 వ తేదీ సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు కేదారేశ్వర, గౌరీ వ్రతాలు, నోములు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల పురోహితులు రామడుగు వెంకటరామ శర్మ, వావిలాల వేణునాథ శర్మ,వావిలాల రామలింగయ్య శర్మ, కొడవటికంటి సుబ్రమణ్య శర్మ, వెంకటేశ్వర శర్మ. పులి రామకృష్ణ శర్మ, లక్ష్మినర్సింహా శర్మ లు ఉన్నారు.




## మునుగోడు రేసులో సీపీఐఎం

**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ చౌటుప్పల్ నారాయణపురం చౌటుప్పల్ మున్సిపాలిటీ కమిటీల సంయుక్త సమావేశం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురు కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సాగు త్రాగునీరు విద్యా వైద్యం భూ సమస్యలు ప్రజా సంక్షేమ కార్మికుల వ్యవసాయ కూలీలు రైతు కార్మిక సమస్యలపై అన్ని రాజకీయపక్షాల కన్నా అగ్ర భాగాన నిలబడిన సిపిఎం ను ప్రజలు గెలిపించాలని ప్రజల పక్షాన పోరాడేందుకే వామపక్షాల మేధావులు తగిన మద్దతు కల్పించి గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జాంగిర్ మాట్లాడుతూ ఎన్నికల్లో అవకాశవాద టిఆర్ఎస్ అవినీతి కాంగ్రెస్ ను మతోన్మాద శక్తులను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మండల కార్యదర్శి సైదులు మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ నారాయణపురం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుంటూరు శ్రీనివాస చారి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ దండ అరుణ్ కుమార్ ఆకుల ధర్మయ్య గోశిక స్వామి భక్తుల దాసు తడక మోహన్ పుష్కా కుల శ్రీనివాస్ కరుణాకర్ ఉష్కాగుల రమేష్ తుమ్మల నర్సిరెడ్డి బొజ్జల బాలయ్య పిట్టల రాములు చింతల సుదర్శన్ నందీశ్వర్ ఎర్ర ఉషయ్య బోయ యాదయ్య పల్లె మధు పల్లె శివకుమార్ చిలక సంజీవరెడ్డి చింతకింది పాండు చింతకాయల నరసింహ పెద్దలు లాలయ్యలు పాల్గొన్నారు.



## చిల్లర వాగ్దానాలు నమ్మి మోసపోవద్దు

- ఓటు మన చేతుల్లోనే ఉంది
- అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది
- ప్రజలకు ప్రజా సంఘాల జేఏసీ విజ్ఞప్తి

**భద్రాచలం విశాల భారతి:** అంబేద్కర్ సెంటర్ నందు ప్రజాసంఘాల జేఏసీ సమావేశం కోగిల గాంధీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సుధాకర్ రావు , అర్థ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం సామాన్యుడికి ఇచ్చిన వరం ఓటు హక్కు అని ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే వాడు నాయకుడు అవుతాడని అటువంటి నాయకుడు ఓటు ద్వారా నిర్ణయించబడతాడని ఏదో ఒక రాజకీయ పార్టీ ద్వారానో, ఇండిపెండెంట్ గానో పోటీ చేసి ఆఖరుకు ఓట్ల ద్వారా ఎన్నికైన నాయకుడు తీరా బడుగు, బలహీన ,ఉన్నత పేద ప్రజలు సమస్యలను ,ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందించే విషయంలో సాధారణ ప్రజలను కలవకపోవడం, వారి ఇబ్బందులను వినకపోవడం, వారి సమస్యల పట్ల విముఖత చూపటం,సర్వసాధారణమైపోయిందనీ ఆవేదన వ్యక్తపరిచారు. ఎలక్షన్ల సమయంలో అమ్మ, అయ్య ,అంటూ వంగి వంగి దండాలు పెట్టి ఓట్లు అడుక్కునేనాయకులకు ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల సమయంలో మాత్రమే మారుమూలలలో ఉన్న గ్రామాలు గుర్తుకు రావడం, ప్రచారాలతో హోరెత్తించి ఉపన్యాసాలతో ఊదరగొట్టడం, సాధ్యం కానీ, అమలు పరచని హామీలను ఇవ్వడం అలవాటుగా మారిపోయిందనీ వారన్నారు. కొంతమంది నాయకులకు కొన్ని గ్రామాలలో మౌలిక వసతులు ఉన్నాయో లేదో తెలియని పరిస్థితిలో ఉన్నారని మనం నిర్ణయించే నాయకుడు మన సమస్యలు తీర్చే నాయకుడు అయి ఉండాలని వారు తెలిపారు. భారత రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉండి పేద ప్రజల కష్టాలపై అవగాహన ఉన్నటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఫౌండర్, ప్రోగ్రాం ఆర్గనైజర్ కనకం శ్రీమన్నారాయణ, జేఏసీ సభ్యులు,బొక్క పున్నయ్య, పెట్టంరాజు ,పూస శ్రీనివాస్ , చీదరగడ్డ శేఖర్,కొమ్ము శ్రీనివాస్ రావు, గాడిద రాఘవులు, కనకం రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బాంధవుడు కేసీఆర్

**తుంగతుర్తి విశాల భారతి:** అడ్డగూడూరు మండల కేంద్రంలో తుంగతుర్తిలో సీఎం కేసిఆర్ గారు తుంగతుర్తినీ దళిత బంధు పైలెట్ గా ప్రకటించడంతో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత యంగ్ అండ్ డైనమిక్ లీడర్ యూత్ ఐకాన్ దళిత బందవుడు డా గాదరి కిషోర్ కుమార్ గారికి అత్యధిక మెజారిటీతో దళితులు అందరూ తమ మద్దతు కిశోర్ అన్నకే అని తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల ఎంపిపి దర్శనాల అంజయ్య గారు జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య గారు మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్ర నాద్ గారు బాలెంల సాగర్ అలువాల శంకర్ బాలెంల సురేష్ బాలెంల బాబు మహాజన్ బలెంల అయోధ్య బలేంల జనార్దన్ గజ్జెలి రవి పోలేపాకా అబ్బులు నిర్మలా వెంకట్ బలెంల అరవింద్ మందుల నరసింహ పూలే కడియం నాగయ్య శ్రీరాముల గిరి తదితరులు పాల్గన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక





**చౌటుప్పల్ విశాల భారతి:** పట్టణ కేంద్రంలో ఎస్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం ఎస్టియు భవన్ చౌటుప్పల్ లో జిల్లా అధ్యక్షులు శ్రీ బకనగారి జంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి వెంకటేష్ హాజరైనారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో వేతనాలు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ప్రముఖ రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని నిలిచిపోయిన బదిలీలు పదోన్నతలను ఎన్నికల అనంతరం పూర్తిస్థాయిలో నిర్వహించాలని అల్పాహార పథకాలకు సంబంధించి పూర్తిస్థాయి మార్గదర్శకాలు విడుదల చేయాలని, పాఠశాలకు స్కావెంజర్లను నియమించాలని కోరారు. తదనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షులుగా కల్లూరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి గణేష్, ఉపాధ్యక్షులుగా, బకన్న గారి జంగయ్య, కార్యదర్శులుగా సుదర్శన్ రెడ్డి, గణేష్ ఆర్థిక కార్యదర్శిగా కాసర్ల మట్టయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఇండ్ల శ్రీనివాస్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి రమేష్, చంద్రమౌళి నర్సిరెడ్డి నరసింహ విశ్రాంతి ఉపాధ్యాయులు నాగభూషణం ఉషయ్య మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అపరిష్కృతంగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం**

**సూర్యాపేట విశాలభారతి:** తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (టీజీ పేట) 202324 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో జరిగిన టీజీ పేట సభ్యుల వార్షిక సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తూము హనుమంతరావు గారు ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన తదనంతరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తూము హనుమంతరావు మాట్లాడుతూ ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కార దిశలో ప్రయత్నిస్తున్నామని,ప్రతి ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టును, ప్రతి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య) పోస్టు ఉండేలాగా అప్గ్రేడేషన్, అర్హత గల స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య) ఉపాధ్యాయులను జూనియర్ కళాశాలలో పిడీ లుగా పదోన్నతి కల్పించుట మొదలగు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం రెడ్డి,ఉపాధ్యక్షులు ఎస్.రామ మోహనా చారి,బి.హుస్సేన్, కోశాధికారి బి.రవి, సహాయ కార్యదర్శులు కె.బ్రహ్మారెడ్డి,యం.కోటేశ్వర రావు,ఎస్.వెంకటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు జి.ఉపేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా ప్రచారం పై గట్టి నిఘా

- సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ప్రారంభం
- ఎంసిఎంసీ నుండి అనుమతులు తీసుకోవాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట విశాలభారతి :** జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్టి నిఘా పెంచామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్ నందు జి3 రూమ్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ఇన్ స్ట్రాగామ్, వాట్సప్, యూ ట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సోషల్ మీడియా ఐటమ్స్ పై ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేస్తూ తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గాల వారీగా పరిశీలన తదుపరి ఆయా నియోజక వర్గాలకు సోషల్ మీడియా వార్తలు, ప్రకటనలు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదుల కేంద్రం నుంచి యంత్రాంగం ఇం టర్నెట్ బేస్డ్ మీడియాలలో వచ్చే ఎన్నికల ప్రచారాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరిం చారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడి యాలో వచ్చే వాటిని పరిశీలనలో తీసుకొని చర్యలు తీసు కుంటామని తెలిపారు.తదుపరి మీడియా సెంటర్, ఇంటిగ్రేటడ్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించి చెక్పోస్ట్ లలో తనిఖీలు, సంబంధిత రికార్డులు అలాగే మీడియా సెంటర్ లో చానల్స్ రికార్డింగ్ ను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ పై దిశా నిర్దేశ్యం చేశారు. ఎంసిఎంసీ నుండి పత్రికలు, ఛానళ్లు ప్రకటనలు కై అలాగే ఆయా పార్టీ అభ్యర్థులు ప్రకటనలు, పోస్టర్లు, పాంప్లెట్స్ ల అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఇ.ఓ సురేష్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డిఐఈ మల్లేశం, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, సోషల్ మీడియా ట్రాకింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేశ్వాపురం గ్రామం నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ లోకి

**తిరుమలాయపాలెం విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కేశ్వాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి 40 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ లోని పార్టీ కార్యాలయానికి మంగళవారం రాగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అందరికీ పొంగులేటి శీనన్న అండగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్లో చేరిన వారిలో టీ. నర్సయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, రాజేందర్, రమేష్, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో మంగళవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో సుమారు 70 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో పల్లెర్ల మహేందర్, నరేష్, నల్లమాసు నిఖిల్, మగ్దుం, జహంగీర్, గదసందుల చందు, బొడపట్ల శివారెడ్డి, పాక దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## మనసున్న మారాజు ఇటకాల చిరంజీవి

**విశాల భారతి యాదాద్రి:** భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో చిప్పలపల్లి సునీత గారు మరణించడం జరిగింది. వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు ఇటికాల చిరంజీవి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు, మాజీ సర్పంచ్ ఆలకుంట్ల నరసయ్యవార్డ్ నెంబర్ సూరారం గోపాలస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముక్కామల నరసయ్య సూరారం రఘు దాస్ ఎడమ శ్రీనివాస్ రెడ్డి చిప్పలపల్లి మధుసూదన్ సూరారం మచ్చగిరి ముక్కామల యాదమల్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌలుసుల వెంకటేష్ ముక్కామల స్వామి బండారు ఉపేందర్ మార్లేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# జపాన్ లో చాలా మంచి సర్ ప్రైజ్ రోల్ చేశాను

### : హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్



హీరో కార్తి తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా నవంబర్ 10న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ విలేకరుల సమావేశంలో జపాన్ విశేషాలని పంచుకున్నారు రాజు మురుగన్ చాలా వైవిధ్యమైన దర్శకుడు. తన ప్రతి సినిమా డిఫరెంట్ గా వుంటుంది. కార్తి గారు, డ్రీమ్ వారియర్ పిక్చర్స్, డీవోపీ రవి వర్మన్, జీవి ప్రకాష్ కుమార్ మ్యూజిక్.. ఇలా జపాన్ టీం చాలా పెద్దది. జపాన్ కథ, పాత్ర చాలా యూనిక్. ఇలాంటి కథని గతంలో వినలేదు. ఇలాంటి సినిమాని చూడడానికి ఆడియన్ గా కూడా చాలా ఆసక్తి చూపిస్తాను. కార్తి గారు అద్భుతమైన నటుడు. తను టీం ప్లేయర్. ఏదైనా సన్నివేశం చేసే ముందు చర్చించుకునే వాళ్ళం. ఆఫ్ స్క్రీన్ కార్తి గారు గ్రేట్ హ్యూమన్ బీయింగ్. ఇది కార్తి గారికి 25వ చిత్రం. ఆయనతో పని చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఆయన చాలా కేర్ తీసుకుంటారు. చాలా సపోర్ట్ చేస్తారు. కార్తి గారు గ్రేట్ కో స్టార్. ట్రైలర్ టీజర్ చూస్తూనే జపాన్ ఒక యూనిక్ సినిమా అని అర్థమైపోతుంది. జపాన్ చాలా డిఫరెంట్ మూవీ. కార్తి గారే కాదు ఇలాంటి పాత్రని గతంలో ఎవరూ చేయలేదు. జపాన్ దీపావళికి పర్ఫెక్ట్ ఫిల్మ్. ఇది గొప్ప థియేటర్స్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రం. తప్పకుండా అందరూ థియేటర్స్ లోనే చూడాలి. జపాన్ చాలా క్రేజీగా వుంటుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. 'జపాన్' లో నా పాత్ర ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ గా వుంటుంది. దాని గురించి ఇప్పుడే ఎక్కువగా రివిల్ చేయకూడదు. ఇందులో నటిగా కనిపిస్తాను. నా పాత్ర జపాన్ జీవితంలో కీలకంగా వుంటుంది. కార్తి, నా పాత్రకు మధ్య చాలా ఆసక్తికరమైన ట్రాక్ వుంటుంది. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.



# 'గుంటూరు కారం' ఫస్ట్ సాంగ్ 'దమ్ మసాలా'

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు, దిగ్గజ రచయితదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ 13 ఏళ్ళ విరామం తర్వాత 'గుంటూరు కారం'తో కలిసి వస్తున్నారు. గతంలో వారు 'అతడు', ,ఖలేజా, వంటి కల్ట్ క్లాసిక్ చిత్రాలను అందించారు. వీరి కలయికలో మరో చిరస్మరణీయ చిత్రం వస్తుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అత్యంత విజయవంతమైన నిర్మాత ఎస్.రాధాకృష్ణ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ ని మూడోసారి చేతుల కలిపేలా చేసిన ఘనత నిర్మాత రాధాకృష్ణ దే. ఈ కలయికలో సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి, అభిమానులు ఈ సినిమాకి సంబంధించిన అప్డేట్లు కావాలంటూ పదే పదే కోరుతున్నారు. షూటింగ్ ఎప్పుడు జరుగుతోంది, సినిమా ఎలా రూపొందుతోంది మరియు ఎలాంటి పాటలు కంపోజ్ చేస్తున్నారు, ఇలా సినిమా గురించి ప్రతిదీ తెలుసుకోవాలనుకున్నారు. రూమర్‌లను అరికట్టడంలో మరియు సరైన సమయంలో సరైన సమాచారం ఇవ్వడంలో మేకర్స్ గొప్పగా పని చేసారు. సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ టీజర్ తర్వాత, గుంటూరు కారం నుండి మొదటి గీతం విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. అటు మహేష్ బాబుకి, ఇటు త్రివిక్రమ్ శ్రీనివాస్ కి అద్భుతమైన ఆడియోలను అందించిన ఎస్.ఎస్. థమన్ ఈ భారీ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పుడు, 'దమ్ మసాలా' వంటి స్పైసీ ట్రాక్‌తో దీపావళిని జరుపుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 7వ తేదీ సాయంత్రం 04:05 గంటలకు 'దమ్ మసాలా' పాట విడుదల చేయబడింది. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని సంజిత్ హెగ్డే, జ్యోతి నూరన్ ఆలపించారు. పాటలోని సాహిత్యం కథానాయకుడి పాత్ర తీరుని తెలుపుతోంది. థమన్ అందించిన ట్యూన్, బీట్ సరికొత్తగా ఉన్నాయి.

# హాట్ అందాలతో చరణ్ బ్యూటీ

మహేష్ బాబు తో భరత్ అనే నేను చిత్రంలో నటించి తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కియారా అద్వానీ. ఈ అమ్మడు తెలుగు లో రామ్ చరణ్ తో వినయ విధేయ రామ సినిమాలో కూడా నటించింది. ఒకటి మంచి విజయాన్ని సొంతం చేసుకోగా, ఒక సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. వినయ విధేయ రామ సినిమా డిజాస్టర్ అవ్వడంతో కియారా అద్వానీ మళ్లీ తెలుగు సినిమా ల్లో నటించదని అంతా భావించారు. కానీ అనూహ్యంగా చరణ్ తో రెండో సారి జత కట్టింది. శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ సినిమాలో నటిస్తున్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించడం ద్వారా ఫుల్ బిజీగా ఉన్న విషయం తెల్సిందే. సినిమాలతో ఎంతగా ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తుందో అంతకు మించి సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు మరియు వీడియోలు చేయడం ద్వారా ఎక్కువ పాపులారిటీ సొంతం చేసుకుంటూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా బంగారు వర్ణపు డ్రెస్ లో కియారా క్లీ వేజ్ షో చేస్తూ చేసిన హాట్ షో కి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేయడం ద్వారా మరింతగా సోషల్ మీడియాలో ఈ అమ్మడు పాపులారిటీని సొంతం చేసుకోవడం తో పాటు స్టార్ హీరోలకు మరింతగా మోస్ట్ వాంటెడ్ గా మారే అవకాశాలు ఉన్నాయంటూ కామెంట్స్ వస్తున్నాయి.



# 18న హైదరాబాదులో సంతోషం ఓటీటీ అవార్డ్స్



ఈ సంవత్సరం గోవాలో సంతోషం ఫిలిం అవార్డ్స్ నిర్వహిస్తున్న సందర్భంగా సంతోషం అధినేత సురేష్ కొండేటి గారు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 18న హైదరాబాదులో సంతోషం ఓటీటి అవార్డ్స్ డిసెంబర్ 2న గోవాలో సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డ్స్ చాలా గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం నాకు సహకరిస్తున్న చిత్ర పరిశ్రమకు చెందిన ప్రతి ఒక్కరికి అలాగే మీడియా మిత్రులు అందరికీ కూడా కృతజ్ఞతలు అలాగే అందరు హీరోలు అభిమానులకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంతోషం ఓటీటీ అవార్డ్స్ కూడా గత ఏడాది మొట్ట మొదటిగా మొదలుపెట్టింది సంతోషం సంస్థ. రెండవసారి ఈ సంవత్సరం కూడా ఈ నెల 18వ తారీఖున ఓటీటీ అవార్డ్స్ ని అలాగే డిసెంబర్ 2న గోవాలో సంతోషం ఫిల్మ్ అవార్డ్స్ ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ సంతోషం సంస్థ నుంచి 25 సంవత్సరాలు పాటు అవార్డులు కొనసాగించాలని అనుకున్నాను ఇప్పటికి 25 సంవత్సరాలు దగ్గర అయింది ఇంకో మూడు సంవత్సరాలు కచ్చితంగా అవార్డ్స్ ఫంక్షన్ నిర్వహిస్తాను. ఆ తర్వాత ఏం జరుగుతుందనేది చూడాలి అని అన్నారు. సంతోషం మ్యాగజైన్ మొదలెట్టినప్పుడు నాకు ఇంకా చిన్న వయసు నాగార్జున గారు చిరంజీవి గారు బాలకృష్ణ గారు, వెంకటేష్ గారు లాంటి అగ్ర నటీనటులందరూ ఇచ్చిన ప్రోత్సాహంతో అవార్డ్స్ మొదలు పెట్టాను టాలీవుడ్ కింగ్ నాగార్జున గారు సంతోషం సురేష్ కొండేటి కూడా ఫిలింఫేర్ స్థాయిలో అవార్డ్స్ నిర్వహించగలడు ఆయన నా పై ఉంచిన నమ్మకాన్ని నేను నిలబెట్టుకోవాలనుకున్నాను అలాగే మెగా స్టార్ చిరంజీవి గారు బాలకృష్ణ గారు లాంటి అగ్ర హీరోలు సురేష్ కొండేటి చేయగలడు అని నా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇన్నాళ్లు వరకు సంతోషం ఫిలిం అవార్డ్స్ ఎక్కడ ఆగకుండా నిర్వహించాను నిర్వహిస్తున్నాను అని అన్నారు. గోవా గవర్నమెంట్ వాళ్ళు సహకారం మర్చిపోలేనిది. అలాగే ఆ గవర్నమెంట్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.

# యష్‌రాజ్ ఫిల్మ్స్ టైగర్3



యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్శ్‌లో ఎప్పుడూ సీక్రెసీ మేజర్ రోల్ ప్లే చేస్తూ ఉంటుంది. ప్రేక్షకుల్లో అమితాసక్తిని క్రియేట్ చేయడానికి ఎప్పుడూ సీక్రెసీని బిల్డ్ చేస్తుంటారు మేకర్స్. ఇప్పుడు టైగర్3లోనూ ఆదిత్య చోప్రా అలాంటిదే ప్లాన్ చేశారు. టైగర్3లోని రెండో పాట ప్రతి కణం కణంలో ఉన్న మేజర్ ప్లాట్ పాయింట్‌ని సినిమాలో చూసి తీరాల్సిందేనని అంటున్నారు ఆదిత్య చోప్రా. ఈ పాటను గురించి డైరక్టర్ మనీష్ శర్మ మాట్లాడుతూ ``టైగర్, జోయా మధ్య ఈ సినిమాలో అత్యద్భుతమైన జర్నీ ఉంటుంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు మరింత అన్యోన్యంగా అనిపిస్తాయి. ప్రతి కణం కణం అందుకు చక్కటి ఉదాహరణ. ఈ పాటను చాలా బాగా చిత్రీకరించాం. ఇందులోని దృశ్యాలను, ఇలాంటి మరికొన్ని కీలక అంశాలను ప్రేక్షకులు వెండి తెరమీద అనుభూతి చెందాలి. ఆ క్షణాల్లో వారి ఆనందాన్ని మేం చూడాలి`` అని అన్నారు. వీడియో సాంగ్‌ని హోల్డ్ చేయడం గురించి చెబుతూ ``చాలా సోల్‌ఫుల్ సాంగ్ ఇది. సల్మాన్‌ఖాన్ మీద తెరకెక్కించిన ఇంత గొప్ప పాటను ప్రేక్షకులకు రుచి చూపకుండా ఆపడం మాక్కూడా బాధగానే ఉంది. కానీ కొన్నిసార్లు తప్పదు. ఎందుకంటే, వెండితెర మీద ఈ పాటను చూసినప్పుడు, మేం ఎందుకలా చేయాల్సి వచ్చిందో ప్రేక్షకులకు తప్పకుండా అర్థమవుతుంది. ఆడియన్స్‌కి ఆ ఎగ్జయిట్‌మెంట్ అందించడానికే ప్రస్తుతం మేం ఈ పని చేస్తున్నాం`` అని అన్నారు.

# రౌద్ర రూపాయనమః లిరికల్ సాంగ్ లాంచ్ !!



విభిన్నమైన టైటిల్ తో ఆకట్టుకుని...వినసొంపైన పాటలతో ఇటు ఇండస్ట్రీలో అటు ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తిస్తోన్న చిత్రం `రౌద్ర రూపాయనమః`. `బాహుబలి` ప్రభాకర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం నుండి పబ్ సాంగ్ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ లాంచ్ చేశారు. `హల్లో హల్లో మీమ్స్ వాలా...ఫుల్ గా ఫోకస్ ఆన్ మీ రో...హల్లో హల్లో ట్రోల్స్ వాలా మేక్ మి మేక్ మి ఫేమస్ రో ` అంటూ సాగే ఈ పబ్ సాంగ్ ను సురేష్ గంగుల రచించగా జాన్ భూషణ్ స్వరపరిచారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా ఈ చిత్రం ఆడియో మార్కెట్ లోకి విడుదలైంది. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ...`` టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. పాటలు కూడా చూశాము..యువతను ఉర్రూతలూగించే విధంగా ఉన్నాయి. ఈ చిత్రం విజయం సాధించి యూనిట్ అందరికీ మంచి పేరు తీసుకరావాలని కోరుకుంటున్నా`` అన్నారు. నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ...`` తలసాని గారి చేతుల మీదుగా మా చిత్రంలోని పంబ్ సాంగ్ లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. త్వరలో సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం`` అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.